
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 8, జనవరి 2025 | 16 పేజీలు




## ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)ను సందర్శించిన
## బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పర్యవేక్షణ అధికారి




16లో.. ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి పలు సూచనలు

2 లో..



# మొక్కజొన్న సాగుపై రైతుల మక్కువ

### రబిలో 40వేల ఎకరాల సాగు

**నర్సంపేట, ప్రభాతవార్త:** డివిజన్ వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం రబిలో 40వేల ఎకరాల పైన మొక్కజొన్న సాగు చేశారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో పత్తి, వేరుశనగ పంటలతో పాటు స్వల్పంగా మొక్కజొన్న సాగును కూడా చేస్తారు. మొక్కజొన్న పంట తీసిన తర్వాత మిర్చి పంటను సాగుచేస్తుంటారు.

అదేవిధంగా పత్తిపంట సైతం అధిక విస్తీర్ణంలో సాగు అవుతుంటుంది. కాగా పత్తి పంటకు చీడపీడలతో పాటు పలు రకాల రోగాలు వచ్చి దిగుబడి తగ్గడంతో పత్తి పంటను ద్వంసం చేసి దాని స్థానంలో మొక్కజొన్న పంటను సాగు చేస్తుంటారు. ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి మాసాలలో పత్తి పంటలను ద్వంసం చేసి మొక్కజొన్న సాగు చేసేవారు. కానీ అందుకు బిన్నంగా పత్తి పంటను నవంబర్‌లోనే ద్వంసం చేసి మొక్కజొన్న పంట సాగు చేశారు. అంతే కాకుండా మిర్చిపంటలకు సైతం రక రకాల రోగాలు రావడం, పంటంత నాశనం కావడంతో మిర్చిపంటలను కూడా ద్వంసం చేసి కొంత మంది మొక్కజొన్న పంటలను సాగు చేశారు. మొక్కజొన్న పంట సగు సులభంగా ఉండటంతో ఆ పంట వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు.

# హామీ నెరవేర్చిన మంత్రి శ్రీధర్ బాబు..



16 లో..

### 108 అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి

**మల్హర్ రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన 108 అంబులెన్స్‌ను మరియు అంగన్వాడీ సూపర్ వైజర్లు కు ఈ సి ఐ ఎల్ సీఎస్ఆర్ నిధులతో ఎలక్ట్రానిక్ స్కూటీలను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ అంబులెన్స్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

# నిరుద్యోగులు కష్టంతోనే పైకెదగాలి



16లో..

**ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తూనే, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి**

**రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో మెగా జాబ్ మేళా**

**రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** ములుగుజిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పి,ఎస్,ఆర్. ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈ,జీ ఎం,ఎం. సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి.జి.ఎం.ఎం. స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐ,టి,డి,ఏ, పి.ఓ. చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా..

# వైద్య సేవలో ఆశ కార్యకర్తలదే ముఖ్య పాత్ర



16లో..

### డి ఎం హెచ్ ఓ అప్పయ్య

**శాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:** ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని, గ్రామాలలో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలదే ముఖ్యపాత్ర జిల్లా వైద్యా అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రుల్లో అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని..

# మొక్కజొన్న సాగుపై రైతుల మక్కువ

మొదటిపేజీ తరువాయి

ఎకరాకు 20 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం, ధర ఆశించిన మేరకు ఉంటే ఎకరాకు రూపాయలు 70 నుంచి 80వేల ఆదాయం రావడం ఖర్చు ఎకరాకు రూపాయలు 15 నుంచి 20వేలు అవుతుండటంతో రైతులు ఒక ఎకరాకు కనీసం రూపాయలు 40 నుంచి 50వేలు లాభం పొందుతున్నారు. పత్తి, మిర్చి పంటలను సాగు చేసి అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయే కన్నా మొక్కజొన్న పంట సాగే సులభంగా ఉందని భావించి అధికంగా సాగు చేశారు. డివిజన్ వ్యాప్తంగా పంట సాగు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సంపేట మండలంలో 6500 ఎకరాలు, దుగ్గొండి 8250 ఎకరాలు, నల్లబెల్లి 4120 ఎకరాలు, ఖానాపురం 2900 ఎకరాలు, చెన్నారావుపేట 9290 ఎకరాలు, నెక్కొండ 9392 ఎకరాలలో సాగైంది. డివిజన్ వ్యాప్తంగా 40,472 ఎకరాలలో రబిలో మొక్కజొన్న పంట సాగైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. కాగా మొక్కజొన్నలకు ధర ఆశించిన మేర వస్తే లాభాలు ఉంటాయని రైతులు చెబుతున్నారు. కాగా పంట చేతికి రాకముందు క్వింటాల్‌కు రూ.2500 పైన కొనుగోలు చేసే వ్యాపారస్తులు, పంటంత ఒకసారి చేతికంది మార్కెట్‌లో అధికంగా మొక్కజొన్నలు రావడంతో సిండికేట్‌గా మారి కేవలం క్వింటాకు రూ.1500 నుంచి 1600 వరకే కొనుగోలు చేసి రైతులను ముంచుతున్నారు. మద్దతు ధర రూ.1700 ఉండగా అడ్డిదారులు మ్యాచర్‌పేరుతో దగా చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష

## పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్‌లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టుకేసులు, టీఎం 33మాడ్యూల్స్‌ల పరిష్కారంలో వేగంపెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైనవిధంగా పరిశీలించి, ఆఫైల్‌లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతోపాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, తహసీల్దార్‌లు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.





# గోదావరి నీటి ఎత్తిపోతల పనుల ప్రారంభోత్సవం



**తరిగొప్పుల, జనవరి 7 ప్రభాతవార్త :**

కరువు ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు దక్కుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మల్లన్న గండి జలాశయం నుంచి గోదావరి జలాలను బొత్తలపర్రె నుండి మండలంలోని అన్నిగ్రామాల 52 చెరువులకు ఎత్తిపోతలపథకం ద్వారా నీటిని తరలించేందుకు పైపులైన్ నిర్మాణ పనులను తరిగొప్పుల మండలకేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు పంటలకు సరిపడా నీళ్లు వస్తున్నాయంటే రైతు సంతోషించ దగ్గ విషయమని, వచ్చే వానాకాలం వరకు పనులుపూర్తి చేసి నీటిని అదించేలా చేస్తామని రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు వ్యక్తిగత వైద్యవిషయంలో పార్టీల కతీతంగా ఎలాంటిఖర్చు లేకుండా నీలిమ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నామని, వచ్చేఏడాది వరకు నియోజకవర్గంలోని ప్రజలందరికీ సాగు, త్రాగునీరు, ఉచితవిద్య, వైద్యం అందేలా ప్రగతి సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండలఅధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్మన్ పోకలజమున, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు ఇర్రి రమణారెడ్డి, పెద్దిరాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ముద్దసాని పద్మజారెడ్డి, తేజావత్ గోవర్ధన్, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, భూక్య జుమ్లాల్‌నాయక్, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, అంకం రాజారాం, భూస యాదగిరి, వంగరామరాజు, చెన్నూరి సంజీవ, బెల్లంరాజు, దామెర ప్రభుదాస్, అంకం శ్రీనివాస్, మల్యాలసుధీర్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎల్‌వీ-లాయర్లకు ఓరియంటేషన్ ట్రైనింగ్




**జనగామ టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ ఆధ్వర్యంలో పియల్‌వి లకు, ప్యానల్ లాయర్లకు అడ్వకేట్‌లకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ పిఎల్‌వీలు, ప్యానల్ అడ్వకేట్లకు నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం 2024, నల్సాస్కీం 2024 లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్‌నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ గురించి వివరించారు. ఐడెంటిఫైడ్ గుర్తించి పోలీస్, మెడికల్ కోర్టు ఆర్డర్ సహాయంతో హాస్పిటల్లో చేర్పించి ట్రీట్మెంట్ ఇప్పించి వారిని జనజీవనంలో కలిపే అంతవరకు పిఎల్‌వి లు ప్యానల్ అడ్వకేట్స్ మెంటల్ ఇల్‌నెస్‌తో బాధపడుతున్న వారికి సహాయంచేయాలని అన్నారు. హాస్పటల్లో చేరిన వారిని వారానికి ఒక్కసారి అయినా వారి తల్లిదండ్రులు లేదా గార్డియన్ తప్పకుండా విజిట్ చేయాలన్నారు. అదేవిధంగా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం 2024న పిఎల్‌విలో ప్యానల్ అడ్వకేట్లకు వివరిస్తూ బెస్ట్ ఇంట్రెస్ట్ ఆఫ్ చిల్డ్రన్ అనగాపిల్లల ఇష్టాన్ని, ప్రైవసీని గుర్తించాలన్నారు. పిల్లలు తప్పుచేస్తే తప్పనిసరిగా అవసరమైతే సైకాలజిస్ట్ దగ్గరకు తీసుకుని వెళ్లాలన్నారు. ఆతర్వాత కార్యక్రమంలో సోమవారం జరిగిన జనగామ బస్టాండ్ పక్కన క్రిస్టన్ గ్రౌండ్‌లో నివసిస్తున్న పేదవారు తరఫున ఇచ్చిన దరఖాస్తును ప్యారాలీగల్ వాలంటరీ శంకర్ జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ కు అందజేశారు. ఈకార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తో పాటు లీగల్ సర్వీసెస్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, బిక్షపతి అడ్వకేట్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానంపైనే భవిష్యత్ ఆధారం..

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా





**జనగామ టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :**

భవిష్యత్ అంతా కూడా మొత్తం విజ్ఞానం పైనే ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేషన్‌రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెల్ కంపెనీ సౌజన్యంతో ఎన్ఎక్స్ - కార్నర్(స్టెమ్ ల్యాబ్) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తం కూడా విజ్ఞానం మీదనే ఆధారపడి ఉందని, అందుకోసం ఈ ప్రయోగశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులతో అనేక అంశాలపై మాట్లాడి వారి తెలివితేటలను పరిశీలించి, విద్యార్థులు, పాఠశాలసిబ్బందిని అభినందించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రమేష్, ప్రభుత్వ బాలికలజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సునంద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. కృష్ణమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ బి. నరసింహారావు, జిసిడిఓ గౌసియాబేగం, సైన్స్ ఆఫీసర్ సిహెచ్.ఉపేందర్, మండలవిద్యాశాఖ అధికారి వి.రాజేందర్, జెడ్పిఎస్ఎస్ తొర్రూర్ ప్రధానోపాధ్యాయులు రమేష్, స్మైల్ ఫౌండేషన్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నతపాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

## సీఐ పి.దామోదర్‌రెడ్డి



**జనగామ టౌన్, జనవరి 7 ప్రభాతవార్త :**

అనుమతులు లేని మాంజా విక్రయిస్తే షాపు యజమానులపై చర్యలు తప్పవని జనగామ ఎస్‌హెచ్‌ఓ పి.దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామ పట్టణంలోని పతంగులు, మాంజా షాపులపై ఎస్‌హెచ్‌ఓ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా అనుమతిలేకుండా ఇండస్ట్రియల్ కొరకు అని గాలిపటంకు సంబంధించిన మాంజా గాలిపటం ఎగురవేయడానికి విక్రయించడంపట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మాంజా విక్రయిస్తున్న మూడు షాపుల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం మాంజా తో పలువురు గాయాలపాలై ఆస్పత్రులపాలయ్యారని, ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా అనుమతిలేని మాంజాలను విక్రయించే వారిపట్ల కఠినచర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులలో ఎస్ఐలు చెన్నకేశవులు, రాజేష్‌కుమార్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**-లక్ష విలువ చేసే కేజి గంజాయి,**

**రెండు ఫొన్లు స్వాదీనం**

**-టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్**

*మహబూబాబాద్,జనవరి7,ప్రభాతవార్త:*

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో






అక్రమ గంజాయి రవాణాను నివారించుటకు కోణార్క్ ట్రైన్‌లో తనిఖీ చేస్తున్న క్రమంలో ఒరిస్సాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ట్రైన్ దిగి రోడ్డుమార్గంలో వెళ్తుండగా స్థానిక రామమందిరం వద్ద గంజాయి బ్యాకులతో అనుమానాస్పదంగా ఉండడంతో టౌన్ ఎస్సై బి.విజయ్‌కుమార్ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో వారిద్దరూ పోలీసులను చేసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న లక్ష రూపాయలు విలువ చేసే 1కేజి గంజాయి, రెండు ఫోన్‌లు ఉండగా వాటిని స్వాదీనం చేసుకొని వారిద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఒరిస్సాలోని బ్రహ్మబరడ ప్రాంతం నుండి 1కేజీ గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైద్రాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. నిందితులు ఒరిస్సా రాష్ట్రం బ్రహ్మబరడ ప్రాంతానికి చెందిన నిషికంఠ స్వైన్, అదే ప్రాంతానికి చెందిన సత్యజిత్ స్వైన్‌లుగా గుర్తిచినట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టౌన్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అభినందించారు.

## కూలీలతో వెళుతున్న తలకిందులైన తుఫాను వాహనం బోల్తా

**తప్పిన పెను ప్రమాదం**

*కొత్తగూడ జనవరి 7 ప్రభాత వార్త :*



వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలకమ్మ నగర్ సమీపంలోని కొత్తగూడ సరిహద్దు ప్రాంతంలో గాదే వాగు మూలమలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడిన తుఫాన్ వాహనం. తప్పిన పెను ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. ఇద్దరికి తీవ్ర గాయాలు, ప్రమాద సమయంలో వాహనంలో 25మంది ప్రయాణికులు, మధ్యప్రదేశ్ నుండి ఖమ్మం జిల్లా జులురుపాడులో మిర్చి ఏరేందుకు వలస వస్తున్న కూలీలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 22 లీటర్ల గుడుంబా స్వాధీనం ముగ్గురి అరెస్ట్



*శాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:*

మండలంలోని గంగిరేణిగూడెం గ్రామం నుండి పత్తిపాక గ్రామానికి ఆటోలో గుడుంబా తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో పత్తిపాక గ్రామ శివారులో ఎక్సైజ్, సివిల్ పోలీసులు రూట్ వాచ్ చేస్తుండగా గంగిరెని గూడెం గ్రామానికి చెందిన బానోతు మమత రమేష్ ప్రగతి సింగారం గ్రామానికి చెందిన దూల మధుసూదన్ పోలీస్ దాడులలో పట్టుబడ్డారు. గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ ఆటో డ్రైవర్ గుడుంబా తరలిస్తూ పట్టుబడినట్లు ఎక్సైజ్ ఎస్సై డి సులోచన స్థానిక ఎస్సై పరమేష్ తెలిపారు. పట్టుబడ్డ వారిని శాయంపేట తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఏఎస్ఐ కుమారస్వామి కానిస్టేబుల్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ నిర్వాహకుడిపై కేసు నమోదు

*చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త*

ప్రైవేటు హాస్టల్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ముగ్ధుంపురం జయముఖి కళాశాలలో బీఫార్మసి ఫస్టియర్ చదువుతున్న నిర్మల్ జిల్లా తాండూరు మండలం ఎల్వి గ్రామానికి చెందిన అవినాష్‌రెడ్డి(18) అనే విద్యార్థి విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన విషయం తెలిసిందే. విద్యార్థి కళాశాల ఎదురుగా ఉన్నటువంటి ప్రైవేటు హాస్టల్‌లో కళాశాలకు వెళ్లి వస్తుండగా హాస్టల్లోనే విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. కాగా ప్రైవేటు హాస్టల్ నిర్లక్ష్యం మూలంగానే తమ కొడుకు చనిపోయాడని తండ్రి దత్తారెడ్డి ఫిర్యాదు చేశాడన్నారు. విద్యార్థి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హాస్టల్ నిర్వాహకుడు వివేక్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

**-కళాశాల వద్ద పోలీసుల బందోబస్తు...**

కాగా స్థానిక జయముఖి కళాశాల వద్ద మంగళవారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్ షాక్‌తో విద్యార్థి చనిపోయిన నేపథ్యంలో పోలీసులు ప్రహార కొనసాగించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తమైన పోలీసులు పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా బందోబస్తు నిర్వహించారు. కాగా విద్యార్థి మృతికి సంతాపంగా ఎలాంటి ఘటనలు జరగకుండా కళాశాల సెలువు ప్రకటించింది.

## వార్త మరింత ఎత్తుకు ఎదగాలి

**రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కాటారంలో వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**

*కాటారం, జనవరి 7, ప్రభాతవార్త*

దశబద్దాలకాలంగా నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ అందరి మన్నలు పొందుతున్న ఖివార్తఖి తెలుగు జాతీయ దిన పత్రిక మరింత ఎత్తుకు ఎగగాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు చేతుల మీదుగా వార్త 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాటి నుండి నేటి వరకు పత్రిక రంగంలో వార్త సేవలు మరువలేవన్నారు. మంచికథనాలతో స్ఫూర్తిని చాటి చెప్పుతున్న ఘనత వార్తకు దక్కుతుందన్నారు. సుమారు 28సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న పత్రిక మరింత ఎత్తుకు ఎదుగాలని, ప్రజధారణలో ముందుండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, వార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఇంచార్జ్ గైని రమేష్ కుమార్, వార్త పాత్రికేయులు రాజేంద్రప్రసాద్, రామచంద్రం, సంతోష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్(డిటిఎఫ్) డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

*మహాముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త*



మహా ముత్తారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు , మండల విద్యాశాఖ అధికారి సంజీవ రెడ్డి , స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా హాజరైన డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి హాజరై మండల బాధ్యులను పరిచయం చేస్తూ, పాఠశాల లో ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను మండలాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ..మారుమూల ప్రాంతంలో పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను హాజరు అయ్యేటట్టు చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని, మరి ఏమైనా సహాయ సహకారాలు అవసరమైతే మేము కూడా సహకరిస్తామని అన్నారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని ఉన్నా, విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి, అలాగే పాఠశాలలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. లేకుంటే భావితరాల యువతకు మనం అందించే అంశాలన్నీ శూన్యమేనని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకునేటువంటి ప్రయత్నాన్ని ప్రతి ఒక సంఘంలో ఉన్న ఉపాధ్యాయులందరూ చేయవలసిన ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నానని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ.. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ సభ్యులంతా కృత నిశ్చయంతో, వృత్తినిబద్ధతతో పనిచేసి సమాజ మార్పుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డీటీఎఫ్ ) మండల అధ్యక్షులు జాటోత్ రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు హాట్కర్ దేవ్ సింగ్, ప్రభాకర్, రత్నకుమారి, ఆలం మల్లేష్, ఉపాధ్యాయులు మంజుల, రాజేంద్రన్, భాస్కర్, భాగ్యవతి, విజయ్, ప్రవీణ్, భూక్య అనిల్, విష్ణు, కోమలత, తదితరులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## కోతుల బెడదతో వృద్ధురాలికి గాయాలు

*దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త*



దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామంలో కోతుల బెడదతో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే గ్రామంలో మంగళవారం స్థానికంగా ఉండే ముదురకోల సాంబలక్ష్మి అనే వృద్ధురాలు తన ఇంటి ముందు పనిచేస్తుండగా కోతుల దండువచ్చి వృద్ధురాలి చేయి మీద పడటంతో ఎడమ చేయి ఎముక విరిగిపోయింది. స్థానికులు వెంటనే వృద్ధురాలి వద్దకు వచ్చి కోతులను వెళ్లగొట్టారు. చేయి విరగడంతో వెంటనే స్థానిక వైద్యాధికారుల వద్ద వైద్యం అందించారు. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కోతుల బెడదను నివారించాలని అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. వృద్ధురాలికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి వరంగల్ ఎంజిఎంకు 108 వాహనం ద్వారా తరళించారు. గ్రామంలో కోతుల బెడదను నివారించాలని బిఆర్ఎస్ మండల యూత్ కార్యదర్శి బొమ్మగాని లక్ష్మణ్‌కుమార్ అన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*

ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బా స నాగరాజు(30) ప్రైవేటు టాక్సీ లు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునే వాడని రెండు ఆటోలు ఫైనాన్స్ లో తీసుకోగా ఫైనాన్స్ సకాలంలో చెల్లించడం భారమై ఆర్థికంగా మానసికంగా మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం మృతుడు నాగరాజుకు భార్య నవనీత కూతురు మధు వర్షిని కుమారుడు రణధీర్ ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఫ్రీ బస్ కారణంగా ప్రైవేట్ టాక్సీ లకు గిరాకిల్లేక ఫైనాన్స్ లు చెల్లించలేక కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు చర్చించుకోవడం విశేషం




## పద్మశాలి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, జనవరి 07, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాటారం మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు పులి అశోక్, మీడియా విభాగం రాష్ట్ర నాయకులు సామల శ్రీనివాస్ , యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖ్యాతం అనిల్ కుమార్ , కాటారం మండల అధ్యక్షులు దోమల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త*



తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ఆవిష్కరించారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దినపత్రిక క్యాలెండర్ను విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వార్త దినపత్రిక మరింత ముందుకు పోవాలని ఆకాంక్షించారు . ఆర్ సి ఇంచార్జ్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, చిట్యాల రేగొండ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ యువజన సంఘం మండల అధ్యక్షులు క్రాంతి**

*రేగొండ, జనవరి 7 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు రమేష్ బిధుడి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ యువజన సంఘం ఉమ్మడి మండల అధ్యక్షుడు కోయిల క్రాంతి అన్నారు. మంగళవారం క్రాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజక వర్గంలోని అన్ని రహదాలను ప్రియాంక గాంధీ బుగ్గల తీర్చిదిద్దుతామని బిజెపి నేత వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు. రమేష్ బీదుడి చేసిన వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని అన్నారు. రమేష్ బీధుడి చేసిన వాక్యాలను ఖండిస్తున్నానని అన్నారు. బిజెపి నేత చేసిన వాక్యాలను వెనుకకు తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కాటారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

*కాటారం, జనవరి 7, ప్రభాతవార్త*



అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేశారు.కాటారం మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు, అదేవిధంగా శ్రీపాద కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ పనులు ప్రజల అవసరాలను తీర్చడంలో కీలకంగా ఉంటాయని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ పిల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజక వర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, కామిడీ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మంథనిని సరస్వతి నిలయంగా మారుస్తాం**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

*కాటారం, జనవరి 7, ప్రభాతవార్త*



ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ట్రస్మా కాటారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోనీ ఆదర్శ హైస్కూల్ లో నిర్వహించిన సబ్ డివిజన్ స్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా మార్చడమే తమ లక్ష్యమని ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల విద్యార్థులకు ఉన్నత, సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి వారి జీవితాలను మార్చేవిధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే తల్లితండ్రులు కూడా వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , ట్రస్మ ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టే శ్రీశైలంలతో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ ల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు ట్రస్మ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం, ట్రస్మా జిల్లా జనరల్ సెక్రెటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షుడు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఏరియా కమిటీ కోశాధికారి వెంకటేష్ గౌడ్, టస్మా జిల్లా కార్యవర్గ సభ్యులు మంజుల, ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, సూర్య జిత్, రాజు, సుదర్శన్, రామ్ చందర్ రెడ్డి, సాయి వాణి, నవీన్ , రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో రైసింగ్ స్టార్ పాఠశాల మొదటి స్థానం

**విజేతలను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు**

*కాటారం, జనవరి 7, ప్రభాతవార్త*



ప్రైవేట్ స్కూల్స్ కాటారం సబ్ డివిజన్ ట్రస్మ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో రైసింగ్ స్టార్ పాఠశాల కబడ్డీ పోటీలలో మొదటి స్థానం నిలువగా మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదగా బహుమతులు అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో కాటారం సబ్ డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో రైసింగ్ స్టార్ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ కబడ్డీలో మొదటి స్థానంలో నిలువగా కాటారంలో నిర్వహించిన ప్రోగ్రాంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. మంజుల రెడ్డి విద్యార్థులను అభినందించారు.

## సింగరేణి ఓసి త్రీ లో రైతుల ఆందోళన

**పరిహారం ఇవ్వలేదని రైతుల నిరసన**

**రెండు గంటలపాటు నిలిచిపోయిన బ్లాస్టింగ్**

*గణపురం జనవరి 07 ప్రభాత వార్త*

మండలంలోని పరశురాంపల్లి సమీపంలోని ఓసి త్రీ ముందు భూనిర్వాసిత రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సుమారు 450 ఎకరాలకు సంబంధించిన పరిహారం అందలేదని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ లారీలను అడ్డుకున్నారు. అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలు బ్లాస్టింగ్ శబ్దంతో పాటు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు లారీలను అడ్డుకోవడంతో బ్లాస్టింగ్ ఆలస్యంగా సాయంత్రం 6 గంటలకు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రతిరోజు తాము ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని బాధిత రైతులు సింగరేణి అధికారులను హెచ్చరించారు.



## కామర్స్అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో స్రవంతికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో గొడిశాల స్రవంతికి యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు.



డాక్టర్ స్రవంతి "పర్ఫామెన్స్ అనాలసిస్ అఫ్ టెలికామ్ ఇండస్ట్రీ ఎస్టడీ అఫ్ సెలెక్ట్ ఎంటర్ప్రైజెస్" అనే అంశంపై ఆచార్య పి.కృష్ణమాచారి పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తిచేశారు. ప్రస్తుతం డాక్టర్ స్రవంతి హైదరాబాద్‌లోని అవినాష్ కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మానేజ్మెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ స్రవంతికి కామర్స్ అండ్ బిజినెస్ అండ్ మేనేజ్మెంట్ అధ్యాపకులు ప్రొఫెసర్ అమరవేణి, ప్రొఫెసర్ నరసింహచారి, ప్రొఫెసర్ వరలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫణీంద్ర, భర్త డాక్టర్ వాసు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

### - కేయూపరిపాలన భవనంముందు ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో 12విశ్వవిద్యాలయాలలో ధర్నా చేశారు. అందులో భాగంగా మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, బొడిగె సతీష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని రెగ్యులరైజ్ ఆలస్యమే కొద్దీ యుజిసి ఏడో వేతన ఒప్పందం ప్రకారం బేసిక్ ప్లస్ డీఏ ప్లేస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3 ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎం.కనకయ్య, డాక్టర్ సాదురాజేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత డాక్టర్ సదాశివ, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సత్యజూల, చందూలాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రఘు, డాక్టర్ సూర్య, వెంకటేష్, డాక్టర్ వీణ కిషన్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సిద్ధార్థ, సంగీత్‌కుమార్, శశిధర్, ప్రియాంక, భాగ్య, సుజాత పాల్గొన్నారు.



## వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ కాదు వన్‌ఎలక్షన్ వన్‌పెన్షన్ కావాలి

### -టీఎస్‌సీపీఎస్ ఎమ్మెల్సీఅభ్యర్థి డా.కొలిపాక వెంకటస్వామి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :**
కేయూలో తెలంగాణరాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కేయూ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారం నిర్వహించారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభమైన పెట్టుబడి ఆధారిత పెన్షన్ విధానంవల్ల ఎంప్లాయిస్ చాలమంది నష్టపోతున్నారని తెలిసి, పాతపెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చేందుకోసం పుట్టిన సంఘం టీఎస్ సీపీఎస్ఈయూ అని, ఇప్పటివరకు గ్రాట్యుటీ ఫ్యామిలీ పెన్షన్ తేవడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న2.50లక్షల మందికి పాత పెన్షన్ ఇప్పించాలన్న సంకల్పంతోపాటు యూనివర్సిటీ అధ్యాపకుల సమస్యలపై పెద్దల సభలో గొంతు విప్పుతానని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో వుంటానని, అలాగే నోసిపిఎస్ నోయుపిఎస్ ఓన్లీ ఓపిఎస్ అనే నినాదంతో ముందుకెళ్లి ఉద్యోగుల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడతానని ఎన్నికల ప్రచారంలో భాగంగా డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. చీ

## కేయూ వాలీబాల్ మహిళలజట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల వాలీబాల్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. చెన్నైలోని జెప్పియార్ యూనివర్సిటీలో జరిగే పోటీలో ఈ జట్టు పాల్గొంటుందన్నారు. క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.



## హన్మకొండ వార్త

## ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా రవీందర్ ఎన్నిక.

**శాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:**
ఉద్యమకారుల ఫోరం (టఫ్) శాయంపేట మండల అధ్యక్షులుగా



ఇమ్మడిశెట్టి రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా (టఫ్) కో కన్వీనర్ పొడిశెట్టి గణేష్ తెలిపారు. ఈ ఫోరం (టఫ్) కమిటీకి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. టఫ్ ప్రధాన కార్యదర్శిగా చల్ల శ్రీనివాస్ మండల శాఖ ఉపాధ్యక్షులుగా ఎండి రఫీ, వనం దేవ రాజ్,మండల కోశాధికారిగా కానుగుల నాగరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసమై పోరాడాలని పేర్కొన్నారు.

## సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు

**పర్వతగిరి, జనవరి 7, ప్రభాతవార్త**
సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు అని వందేమాతరం ఫౌండేషన్



వ్యవస్థాపకులు వందేమాతరం రవీంద్ర అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు శత శాతం ప్రాజెక్టులో భాగంగా నేడు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పర్వతగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అధ్యక్షతన తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు అని చెబుతూ పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించి మన పాఠశాలల గౌరవాన్ని పెంచాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వందేమాతరం ఫౌండేషన్ నిర్వహిస్తున్న శతశాతం ప్రాజెక్టులో భాగంగా ఈ యొక్క పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను బేస్ లైన్ పరీక్ష నిర్వహించి 15 మందిని విద్యార్థులను లిటిల్ టీచర్స్‌గా పెడుతూ వారికి బ్యాడ్జీలను అందజేశారు. ఈ లిటిల్ టీచర్స్‌గా ఉన్నటువంటి విద్యార్థుల తమ గ్రూపులో ఉన్న మిగతా విద్యార్థులకు తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించినటువంటి పాఠ్యాంశాలపై ఎలాంటి సందేహాలు ఉన్న వీరు నివృత్తి చేస్తూ తమ గ్రూపు విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చూడటం బాధ్యతగా వీరితో ప్రమాణం చేయించారు. మండల విద్యాశాఖ అధికారి గాదె లింగారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పరీక్షల ఫలితాలు వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి దోహదపడుతాయని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**హసన్ పర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త.**
ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు, కౌలు రైతుకు సైతం 12 వేల రూపాయలు ప్రకటించినందుకు, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసినందుకు, రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేసినందుకుగాను మంగళవారం హాసన్ పర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో పాలాభిషేకం చేసి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హనుమకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పండ్ల పంపిణీ చేశారు . అనంతరం పింగిలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతుల పక్షాన నిలబడి వారికి కావలసిన సహాయాన్ని అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం భూమిలేని రైతుల గురించి పట్టించుకోలేదని, వారికి అనుకూలంగా ఉండే రైతులు గుట్టలకు, పుట్టలకు రైతుబంధును ఇచ్చి కోట్లాది రూపాయల అప్పులను రాష్ట్ర ప్రజలపై మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, పిఎసిఎస్సి చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, మాజీ జడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మేడిపల్లి మదన్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహా రాములు, జన్ను రవీందర్, శీలం రమేష్, మేకల ఆనంద్, బండా రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బల్సుకురి శ్రీనివాస్, కోడెల మురళి, పెంబర్తి మాజీ సర్పంచ్ జోరిక పూల, దాడి సదానందం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, ఐనవోలు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# అంగన్వాడీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎండి అంజద్ పాషా

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త:** అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా డిమాండ్. ములుగు. ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక బండారుపల్లి రోడ్డు నుండి ములుగు కలెక్టర్ కార్యాలయం వరకు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ కలెక్టర్ గారి కార్యాలయం ముందు ధర్నా. అంగన్వాడి అండ్ హెల్పర్స్ సమస్యలు అయినా కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా పెన్షన్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని సమస్యలు పరిష్కరించాలని ధర్నా రాష్ట్ర కమిటీ పిలుపులు భాగంగా. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ భాష ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని 18000 వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత ప్రమాద బీమా 15 లక్షల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని నాణ్యమైన సరుకులు సెంటర్లకు అందించాలని మినీ టీచర్లకు 13,500 వేతనం 9 నెలల




పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు పెంచాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు ఆయా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని త్రాగునీరు విద్యుత్ సరఫరా అందించాలని అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని ఈ ధర్నా సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి కృష్ణకుమారి మీనా కుమారి కే సమ్మక్క పార్వతి ఎస్ రోజా రాణి అరుణకుమారి సీత ఎస్ లక్ష్మీదేవి చెన్నమ్మ సుభాషిని. ఏఐటీయూసీ నాయకులు కే రాజేందర్ సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ హైస్కూల్ కి ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డు

*ములుగు, జనవరి 7, ప్రభాతవార్త :*




హై బీజు టీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డు 2024 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మల్టీజోన్ 2 లో గల 19 జిల్లాల నుండి జిల్లాకు ఒక ఉత్తమ పాఠశాలను ఎంపిక చేయడం కోసము నిర్వహించిన సర్వేలో ములుగు జిల్లా నుండి జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల ఎంపిక కావడం జరిగింది. 2024వ సంవత్సరములో పాఠశాలల పనితీరు, ఉత్తీర్ణత శాతం, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల ప్రగతికి చేపడుతున్న చర్యలు, పాఠశాల వాతావరణము, పచ్చదనం పరిశుభ్రత తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయము, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యము, నీటి వసతి తో కూడిన బాల బాలికలకు వేరువేరు టాయిలెట్స్, ఇంటర్నెట్ కోసము వైఫై సౌకర్యం, పాఠశాలలో కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజనం కోసం గ్యాస్ పొయ్యిలు, విద్యార్థులు క్రీడల్లో రాణింపు, జిల్లా రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి వాటిలో ఉత్సాహంగా పాల్గొనడం ,గత సంవత్సరము ట్రిబుల్ ఐటీ బాసర లో రెండు సీట్లు సాధించడము, 100 ఉత్తీర్ణత ,మండలంలో ప్రథమ స్థానము లో నిలవడంతో పాటు, అనేక కరిక్యులర్ కో పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలలో రాణిస్తున్నందున ,సాంస్కృతిక కార్యక్రమాల్లో, పాల్గొంటున్నందుకు విద్యతోపాటు సహ పాఠ్యాంశాలలో విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకుగాను జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలను ములుగు జిల్లా నుండి ఎక్సెలెంట్ అవార్డు 2024 కోసము ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డును శాంతా బయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మల్లారెడ్డి విద్యాపీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి ఎస్ సి ఆర్ టి నుండి రాధా రెడ్డి గారు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ స్కూల్ పురస్కారము ప్రదానం చేయడం జరిగింది ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి పానిని సార్, సెక్టోరియల్ ఆఫీసర్లు, .మల్లారెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి ,ఏసీజీ జయదేవ్ గార్లకు మరియు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు దిశా ఫౌండేషన్ సుస్మిత మేడం, ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పింగళి నాగరాజ్, సార్ డిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతాపరెడ్డి సార్ , జన్య ఫౌండేషన్ సురేంద్ర గారు, మోలిటెక్ ఐటి సొల్యూషన్ గార్లకు, హెచ్ఎం రాధికా మేడం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జరీన బేగం గారు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలకు వచ్చిన అవార్డు మా ఉపాధ్యాయ బృందం పై బాధ్యత పెంచిందని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తామని సవినయంగా తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో జనగాం బాబురావు సిహెచ్ అంబేద్కర్ మాజీ చైర్మన్ రమేష్ గారు పాల్గొని డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత ప్రతాపరెడ్డి గారు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

గోవిందరావుపేట మండల బిజెపి కన్వీనర్ మార్క సతీష్.

*గోవిందరావుపేట ప్రభాతవార్తన*

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు రాజధాని లో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బిజెపి మండల కన్వీనర్ మార్కా సతీష్ అన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, వాపు ను చూసి బలుపు అనుకుంటున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఇప్పటికే కాంగ్రెస్ ముక్త్ భారత్ కాస్తా కాంగ్రెస్ నాయకుల ముక్త్ భారత్ కాబోతుందేమో చూసుకోవాలి అని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంది కదా అని కాంగ్రెస్ కార్యకర్తలు వీధి రౌడీల్లాగా రెచ్చిపోతున్నారు అని తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని, దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు , జాడి వెంకట్ , ఏనుగు రవీందర్ రెడ్డి , కర్ర సాంబశివ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి , చందా జ్యోతి , నామ వరప్ప విజయలక్ష్మి , రుద్రారపు సురేష్ , పసుల బాబురావు , సాంసోత్ రాజన్న నాయక్ , దుగ్గినేని భాను తది తరులు పాల్గొన్నారు.

## నార్లాపురం ఏరియలో పారిశుద్ధ పనులు

**తాడ్వాయిప్రభాతవార్త(జనవరి01)** మండలంలోని నార్లాపురం చింతల క్రాస్ వద్ద పారిశుద్ధ పనులుచేపట్టారు. జి పి పరిధిలోని పడిగాపురం, చింతాల క్రాస్ వద్ద ఈపనులను చేశారు. పంచాయతీకార్యదర్శి పైఅధి కారులు ఆదేశాల మేరకు ఈపనులు చేపట్టారు. మినిజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. చెత్తా,చెదారం ఉన్నట్లయితే ఇబ్బందులు పడతారు. అందుచేత పారిశుధ్యపనులను చేయించారు చింతల్ క్రాస్ లో మూడువైపుల గలరోడ్లలో పారిశుధ్యపనులు మంగళవారం చేపట్టారు రోడ్లన్నీ శుభ్రం చేయించారు .మినిజాతర సమీపించింది. ఈక్రమంలో భక్తులు దైవ దర్శనం కోసంవచ్చి చింతల క్రాస్ రోడ్డులో చెట్లకింద వంటా వార్పు చేస్తున్నారు. పంచాయతీ కారోబార్ సిబ్బంది తదితరులు ఉన్నారు. ఇప్పటి నుంచి మినిజాతర ముగిసే దాక వారానికోసారి పారిశుద్య పనులు చేయించుతున్న కార్యదర్శి తెలిపారు.



# ములుగు వార్త

## ఆదివాసి ఉద్యమ యోధుడికి ఘన నివాళులు

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,*



ఆదివాసి సమాజం కోసం తన ఊపిరి ఉన్నంతవరకు నిరంత పోరాటం చేసిన ఉద్యమ యోధుడికి ఘన నివాళులు వెంకటాపురం మండల కేంద్రంలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ఆ సంఘ ఆధ్వర్యంలో ఆదివాసి నాయకుడు తాటి సాంబశివరావు 14వ వర్ధంతి నిర్వహించడం జరిగింది.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉయిక శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసి స్వాభిమాన పోరాట యోధుడు తాటి సాంబశివరావు ఆదివాసి సమాజం కోసం ఎంతో పాటుబడ్డారని,తన జీవితాన్ని ఆదివాసి సమాజ భవిష్యత్తు కోసం ఎనలేని ఉద్యమాలు చేసి అమరులయ్యారని గుర్తుచేశారు. ఆయన చేసిన ఉద్యమాలను ఈనాడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రస్తావించారు.అలాగే ఆదివాసి విద్యావంతులు పడుతున్నా సమస్య జీవో నెంబర్ 3 చట్టం చెయ్యాలని,జనవరి 20న ఏటూరు నాగారం ఐటీడీఏ ఆవరణంలో ధర్నా కార్యక్రమానికి ఆది వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అలాగే ఆదివాసి గూడేల నుంచి మరో కొమరం భీం,బిర్సా ముండా,లాంటి ఉద్యమ వీరులు ఉద్యమ బాట పట్టాల్సిన సమయం వచ్చిందని,ఆదివాసి విద్యావంతులు యువత రానున్న రోజుల్లో మన చట్టాల కోసం జీవోల కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్యామల వెంకటేశ్వర్లు, పూనెం అర్జున్, ఉయిక సమ్మయ్య,ఉయిక గోపి, ఉయిక జగన్,చిక్కుడు రజిని,పర్షిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కరపత్రం ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :*



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో కాంట్రాక్టు లెక్చరర్ జూలసత్యం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని, సామాజికన్యాయం అన్ని కులాలకు దక్కడంకోసం వర్గీకరణ అమలులోకి రావాలని అందుకు తనవంతు పాత్రను నిర్వహి స్తామని తెలిపారు. అంతేకాకుండా మేధావులనదన్నును నిరుద్యోగులు విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర ్మంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్ల రమేష్ మాదిగ, బొచ్చు తిరుపతి మా దిగ, డా.కనకయ్య మాదిగ డా.స్వామిమాదిగ డా.భిక్షపతి మాదిగ డా.దాస్ మాదిగ డా. చందర్ మాదిగ డా.లింగన్న మాదిగ మందరాజు మాదిగ కుమ్మరి రాజయ్య మాదిగ సుశీల్ మాదిగ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్యం తగ్గిస్తామంటూ సాకులు

## ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకమే

## ప్రజలపై పెరగనున్న భారం ..

## ఐక్యపోరాటాలతో కేంద్రంపై సమరం..

## ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య

*జనవరి 7, ప్రభాతవార్త బాలసముద్రం :*

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బీజేపీ సర్కారు విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నదని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య విమర్శించారు. విద్యుత్ బస్సులుప్రజలు, ఆర్టీసీలపై ప్రభావం" అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో లక్ష్మయ్య మాట్లాడుతూ కాలుష్యం తగ్గించేందుకు విద్యుత్ బస్సులను తీసుకొస్తున్నట్టు ప్రభుత్వం చేస్తున్న వాదనను కుంటిసాకుగా కొట్టిపారేశారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీ పరిధిలో కాకుండా ప్రయివేటు రంగంలో తీసుకొస్తుండటంతో భవిష్యత్తులో ఉద్యోగులు, కార్మికుల ఉద్యోగ భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. విద్యుత్ బస్సుల రాక తర్వాత వాటి నిర్వహణ వ్యయం కూడా ఎక్కువనీ, వాటితో ప్రజలపై ఛార్జీల భారం మోపుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇక సమరం చేయాల్సిందేనని సూచించారు. రవాణారంగంలోని మిగిలిన కార్మిక, ఉద్యోగ సంఘాలతో కలిసి ఐక్యపోరాటాల దిశగా పయనించి, మోడీ సర్కారుకు అల్టిమేటం ఇవ్వనున్నట్టు తెలిపారు. విద్యుత్ బస్సుల వెనుక ఉన్న కుట్రలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కాలుష్యంలో 50 శాతం కాలుష్యం పరిశ్రమల ద్వారా వస్తున్నదని తెలిపారు. రవాణా రంగం ద్వారా 20 నుంచి 30 శాతమే వస్తున్నదని చెప్పారు.కాలుష్యాన్ని తగ్గించాలనే చిత్తశుద్ధి నిజంగా ఉంటే, రవాణా రంగంలో వ్యక్తిగత వాహనాలను తగ్గించి, ప్రజారవాణా వ్యవస్థను పెంచాలని పర్యావరణవేత్తలు చెబుతున్న సూచనలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాలుష్యం తగ్గించేందుకు అమ్‌స్టర్‌డ్యామ్ అనే చిన్న దేశం ప్రజారవాణాను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నదని ఉదహరించారు. మొత్తం మన వాహనాల్లో 0.69లోపు మాత్రమే ఆర్టీసీ బస్సులున్నాయనీ, అయితే ప్రభుత్వాలు కాలుష్యానికి ఆర్టీసీ బస్సులే ఎక్కువ కారణమన్నట్టు చిత్రీకరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాలుష్యం తగ్గించేందుకు డీజిల్ బస్సులను పక్కన పెట్టి సీఎన్జీ బస్సులను వాడుతున్నారని తెలిపారు. రూ.5060 లక్షలకు వచ్చే సీఎన్జీ బస్సులను పక్కన పెట్టి రూ.1.80 కోట్ల విద్యుత్ బస్సుల కోసం కేంద్ర ప్రభుత్వం పరుగులు పెడుతున్నదని ఎద్దేవా చేశారు. దేశంలో దొరికే లిథియంను వెలికి తీసే చర్యలను చేపట్టి, బ్యాటరీల తయారీకి పూనుకున్న తర్వాత విద్యుత్ బస్సు కోసం ఆలోచించవచ్చనీ, చైనా అదే చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బస్ బాడీ బిల్డింగ్‌లు, వర్క్‌షాప్‌లను మెరుగ్గా ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. విద్యుత్ బస్సులకు ఇచ్చే సబ్సిడీ రూ.35 లక్షలు ప్రయివేటు వ్యక్తులకే వెళతాయని తెలిపారు. పైపెచ్చు ఆ బస్సుల ద్వారా వచ్చే నష్టాన్ని ఆర్టీసీ ప్రయివేటు వ్యక్తులకు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విద్యుత్ బస్సుల ధర, నిర్వహణ వ్యయం ఎక్కువే గనుక వాటిలో ప్రయాణ ఛార్జీలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. ఢిల్లీలో రూ.60 రూపాయలతో సీఎన్జీ బస్సుల్లో ప్రయాణించే దూరానికి, విద్యుత్ బస్సుల్లో తిరగాలంటే రూ.200 నుంచి రూ.300 ఛార్జీలను ఇతర ప్రాంతాల్లో ప్రజలు చెల్లిస్తున్నారని చెప్పారు. 10 వేల విద్యుత్ బస్సులు కొనుగోలు చేసేందుకు రూ.20 వేల కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం సిద్ధపడిందనీ, అదే డబ్బుతో డీజిల్ బస్సులైతే 80 వేలు, సీఎన్జీ బస్సులైతే 60 వేల బస్సులు కొనుగోలు చేయొచ్చని తెలిపారు. ఇప్పటికే దేశంలో అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని గుర్తుచేశారు. విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ.9,000 కోట్లు ఖర్చు అవుతాయంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ బస్సుల రాకతో సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తారనీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్, కార్మికుల ఇతర సౌకర్యాలేవీ ఉండబోవని హెచ్చరించారు. దేశంలో సంప్రదాయేతర ఇంధన వనరులు ప్రయివేటు, కార్పొరేట్ల చేతుల్లో ఉన్నాయనీ, అందుకే కేంద్రం వాటి పాట పాడుతున్నదని విమర్శించారు. ఆ పేరుతో ప్రయివేటుకు అప్పగించి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తున్నదని తెలిపారు. బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగులకు బలవంతంగా వీఆర్ఎస్ ఇస్తున్నట్టే భవిష్యత్తులో ఆర్టీసీలో ఇచ్చే పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి రావద్దంటే ఇక సమరమే మిగిలిందని అప్రమత్తం చేశారు. రవాణారంగ ఉద్యోగులు గంట సమ్మె చేస్తే ప్రభుత్వాలు దిగివస్తాయని గతానుభవాలను గుర్తుచేశారు. అందరిని ఒకే వేదిక వద్దకు తెస్తామనీ, కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇస్తామని హెచ్చరించారు. ఈ నెలలో ఫెడరేషన్ జాతీయ సమావేశాల అనంతరం, బడ్జెట్ సమావేశాల్లో ఛలో ఢిల్లీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలివి.**

**ఎస్.రావు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికే**

ంద్రం తెచ్చిన ఇవి బస్సుల విధానాన్ని వ్యతిరేకించాలని టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు డిమాండ్ చేశారు. సదస్సులో ఆయన ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గతంలో బీజేపీ తెచ్చిన ఈ విధానాన్ని బీఆర్ఎస్ ఆమోదించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 11 వేల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని గుర్తుచేశారు. ఆర్టీసీ పరిధిలో ఉంటేనే ఆర్ఓఆర్ (రూల్ ఆఫ్ రిజర్వేషన్) అమలవుతుందని, ఆయా వర్గాల ప్రయోజనాలను కాపాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిన మూలధన పెట్టుబడిన పునరుద్ధరించాలనీ, ఆర్టీసీని ప్రజా రవాణాగా గుర్తిస్తూ ఆదాయానికి, ఖర్చుకు మధ్య వచ్చే గ్యాప్‌ను ప్రభుత్వమే రీఎంబర్స్ చేయాలనీ తదితర 13 డిమాండ్లను ప్రతిపాదించగా, సదస్సు ఆమోదించింది. ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రికి వినతిపత్రాల సమర్పణ, తదితర కార్యాచరణను ప్రకటించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ విధానాలపై కార్మికులు మాట్లాడొద్దంటున్నారనీ, ఉనికికే ప్రమాదం కలిగించే విధానాలపై ఎలా మౌనంగా ఉంటామని ప్రశ్నించారు. ఆధునీకరణ, కాలుష్యరహిత చర్యలకు తాము అనుకూలమని స్పష్టం చేశారు. ఆర్టీసీ నుంచి ఒక శాతం కంటే తక్కువ కాలుష్యం వస్తుంటే, 99 శాతం కాలుష్యం బయటి నుంచి వస్తున్నదని గుర్తుచేశారు.

**ఎస్‌డబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ** టీజీఆర్టీసీ ద్వారానే విద్యుత్ బస్సులను నడిపిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త



## పోచాపురంలో సీతక్క ప్రజా దర్బార్

గిరిజన గ్రామాల్లో రోడ్లకు పెద్దపీట.

పోచాపురం ప్రచాదర్బార్ లొ మంత్రి సీతక్క.





**తాడ్వాయిప్రభాతవార్త(జనవరి07)** మారుమూలలోని దట్టమైన అడవుల సమీపం లో, ఉంటున్న గిరిజన గ్రామాలలో రోడ్లఅభివృద్ధికి పెద్దపీట వేస్తు న్నారు. మండలంలోని పోచాపురంలో కలెక్టర్ దివాకర్ టి,ఎస్ అద్యక్షతన జిల్లా ఎస్పి శబరీష్ ఐటిడీఏ పీ ఓ చిత్రామిశ్రా అద్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మంత్రిసీతక్క ముక్యఅతిథిగా హజరై మాట్లాడారు. చాలాకాలంగ ఈప్రాంతానికి రోడ్లులేక అవస్తలు పడుతున్నారు. ఈఏరియా ప్రజాప్రతినిధులు పలుదఫాలుగ రోడ్లవిషయాన్ని తనదృష్టికి తెచ్చారు. కానిమనచేతిలో ఏమిపట్టులేనప్పుడు ఏమిచేయలేము. పోచాపురం కొడిల నుంచి బీటినిర్మాణానికి రూ 4,10కోట్లు, అదేవిధంగా లింగానుంచి బొల్లెపెల్లికి రూ4,,20కోట్లతొరోడ్డు,పోచాపురం నుంచిబందావరకు4,5 కిలోమీటర్లుకు రూ3..50 కోట్లు నిధులు మంజూరిచేశారు .ఈనిధులన్నీ ఐటిడీఏ ద్వారనె మంజురి అయ్యాయని తెలిపారు. అదేవిధంగా నాలుగు గ్రామాలకు రోడ్లు పిఆర్ మరియు ఆర్ అండ్ బి శాఖల ద్వారనె ఈపనులు చేపడుతారని,తెలిపారు. అలిగూడెం గ్రామానికి రోడ్డు వారంరోజుల్లో నిధలు మంజురి అవుతాయన్నారు. వాల్లకు కూడరోడ్డు సౌకర్యం చేస్తారు చాలాకాలంగా ఎదురుచూస్తున్న అల్లిగూడెం గిరిజనుల కళకూడ నెర వేరబోతుంది.అనిఅలిగూడెం సమీపంలోగల అల్లిమడుగు చెక్ డ్యామ్ నిర్మాణం త్వరలో ప్రారంబం చేస్తారన్నారు. అటవీశాఖ ఆటంకాలు ఉండటం మూలంగా ఈపనులు ఎప్పుడొకావలసినవి, ఇప్పుడు సమయం ఆసన్నమైందన్నారు. స్థలంపరశీలన కూడపూర్థయింది. ఫారెస్టు డి,ఎఫ్ ఓ కూడఇక్కడె ఉన్నందున సమస్యకూడ పరీస్కారం అయినట్లే అన్నారు. ఇంకాకొన్ని పనులు మిగిలిఉన్నాయి మరికొద్దిరోజులలో పరిస్కరిస్కరిస్తామని తెలిపారు. మరికొన్ని చిన్న చిన్న పనులు ఈ జి ఎస్ ద్వారా చేయించడం జరుగుతుంది. ఇందుకుగాను ఎంపిడిఓ ,,తహశీల్దార్ మిగతాపనులను చూస్తారని తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం జరిగింది ఇప్పుడుఅలాంటిది లేకుండాపోయాయి. చాలాకాలంగ రోడ్లులేక గిరిజనులు అవస్థులు పడేది. కొడిశలక్రాస్ నుంచి కాలినడకన వాగులుదాటి, దట్టమైన అడవిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెల్లవలసి వచ్చేది. రోడ్లనిర్మాణం పూర్తయితె ఇబ్బందులు ఉండవన్నారు. రోడ్లనిర్మాణాలకు రూ12,,50 కోట్లను మంజురి చేయించడం,జరిగింది బందాల, లింగాల ఏరియాలలో అభివృద్ధి పనులకు ఇంకాఎన్నినిధులైన మంజూరిచేయించడం జరుగు తుందన్నారు. ఇక్కడ ప్రజాదర్బార్ నిర్వహించాలని ఆలోచనతోనె ఈకార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈఏరియాలో గిరిజనులకు శాశ్వతంగ నిత్యవసరమైన, సమస్యలు పరిస్కారం అయినట్లయితె వాల్లకు బందాల, పోచాపురం,నర్సాపురం, అల్లి గూడం కొడిశల, లింగాల గ్రామాలకు సగంసమస్యలు పరిస్కారం అయిట్లే అవుతుంది. కార్యక్రమం అనంతరం పోచారం పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు తయారుచేసిన వంటలను పరశీలించారు విద్యార్థుల బాగోగులు ఆరోగ్యం,పరిశుభ్రత, విషయాలు అడిగితెలుసుకున్నారు ఈకార్యక్రమంలొ ములుగు డిఎస్ పి,రవీందర్ పస్రా సి ఐ రవీందర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఆర్ డి ఓ వెంకటేష్ ,ఐటిడిఏ ఈ ఈ వీరభద్దం, పీఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశం డీఈవో దేవరాజ్, ఆర్ టి సి /డి ఎం జోష్న ,తహశీల్దార్ ఎంపిడీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్సకళాశాలలో ముగ్గుల పోటీలు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :*




తెలంగాణరాష్ట్రంలో ప్రజలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటని, దీనిని ప్రతీసంవత్సరం కళాశాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విధానం. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలను పరిశీలించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి పవిత్రమైన పండుగలలో సంక్రాంతి ముఖ్యమైందని ముఖ్యంగా గ్రామీణ వాతావరణంతో కూడుకున్న సంక్రాంతి పండుగ ముగ్గులతో ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారని, అయితే కళాశాలలోని విద్యార్థులకు ప్రతీసంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో సాంప్రదాయక, ఆధునిక సాంకేతిక, మాతృత్వ, యువత, సైతాన్, వంటి ముగ్గులను విద్యార్థులు వేశారని తెలిపారు. పోటీలను పరిశీలించి న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేస్తారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఎంబీఏ ఫస్ట్‌సెమిస్టర్ పరీక్షాఫీజు నోటిఫికేషన్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయ ఎంబిఏ ఫస్ట్‌సెమిస్టర్ పరీక్షాఫీజు నోటిఫికేషన్‌ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి అసిం ఇక్బాల్ మంగళవారం విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 22వరకు, అపరాధ రుసుము రూపాయలు 250లతో ఈనెల24వ తేదీవరకు ఉన్నట్టు వారు తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చుఅని పేర్కొన్నారు.

**- కేయూ పీజీ 3వసెమిస్టర్ రివైజ్డ్ టైం టేబుల్ విడుదల..**

కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ 3వసెమిస్టర్ రీవైజేడ్ టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య మంగళవారం విడుదల చేశారు. మొదటి పేపర్ ఈనెల 25వ తేదిన, రెండవ పేపర్ 27న, మూడవ పేపర్ 29వ తేదిన, నాల్గవ పేపర్ 31వ తేదిన, ఐదవ పేపర్ ఫిబ్రవరి 3వ తేదిన, అరవ పేపర్ ఫిబ్రవరి 5వ తేదిన మధ్యహ్నాం 2.00 గంటల నుంచి 5.00గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అని వారు పేర్కొన్నారు.

## విదుల్లో చేరిన ఎస్సెస్సే ఉద్యోగులు

చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు మంగళవారం తిరిగి విధుల్లో చేరారు. న్యాయపరమైన డిమాండ్లు పెండింగ్‌లో ఉన్న సమస్యలు సమానపనికి సమాన వేతనం, పేస్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ



గత నెల పది నుండి సమ్మె చేసిన విషయం తెలిసిందే. కాగా వీరి డిమాండ్ల పట్ల మంత్రి వర్గ ఉపసంఘం సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు డిమాండ్లను క్రమేణా నెరవేరుస్తామని సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తామని హామి ఇవ్వడంతో వారంతా ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవిస్తూ విధుల్లో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారికి విదుల్లో చేరుతున్నట్లు సమ్మె విరమణ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు అశోక్, యాదగిరి, రాము, ఇందిరా, నర్సింహరాములు, సంపత్, స్వామి, బాలు, శిల్ప, స్వప్న, తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌లో జరిగే బీసీ విద్యార్థుల సమర బేరి సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో జరిగే బీసీ విద్యార్థుల సమర బేరి సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగే బీసీ విద్యార్థుల సమర బేరి




సభ గోడ పత్రికలను బీసీ విద్యార్థి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గోపగాని నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట పట్టణంలో ఆచార్య డిగ్రీ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల తక్షణమే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు నర్సంపేటలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆవరణంలో బీసీ విద్యార్థుల సమర శంకారావం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, నాయకులు పిట్టల సురేందర్, ముదిరాజ్, మండల కార్యదర్శి బేతి భాస్కర్, విద్యార్థి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గోపగాని నాగరాజుగౌడ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌కు కుర్చీల బహూకరణ

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

పట్టణంలోని మూడవ అంగన్వాడీ సెంటర్‌కు తడిగొప్పుల హారశ్రీ పుట్టిన రోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు పది కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ బత్తిని శిరీష మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న ప్రీ స్కూల్ పిల్లలు కూర్చోడానికి కుర్చీల బహూకరించడం ఎంతో ఆనందదాయకమని పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సహాయ సహకారాలు అ ం ది ం చ ´ డ ´ ం అభినందనీయమన్నాం



## టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈవో

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ 2025ను మధ్యాహ్న విరమ సమయంలో మహేశ్వరం ప్రభుత్వ



పాఠశాలలో ఎంఈవో కొర్ర సారయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ అధ్యాపకదర్శి డైరి ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటాయని విద్యాశాఖలోని వివిధ జీవోలను ఇతర విషయాలను సవివరంగా ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించే విధంగా ఉంటాయని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యారంగ సమస్యల పట్ల నిరంతరం అధ్యాయనం చేస్తూ ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో ముందుండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్, మండల అధ్యక్షులు ఎండి రాయబోస్, ప్రధాన కార్యదర్శి ఏ.హరిజియా, కోశాధికారి అర్జున్, సాగర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని శాస్త్రవేత్త నిరూప బ్రీడర్ దేశ్‌పాండే అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో రైతు తోటకూరి రాజు మిర్చి




తోటలో యునైటెడ్ జెనటిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ యూజి 407 మిర్చిలో క్షేత్రీయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. యూజీ 407 అనే మిరప రకం విత్తితే మంచి కాపు వచ్చి ఎకరానికి 30 క్వింటాళ్ల నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. రైతులకు మిరప పంటలపై సూచనలు సలహాలు ఇచ్చారు. రైతు వ్యవసాయం సాగు చేసే ముందు మెలుకువలు పాటించాలన్నారు. రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట చిల్లీ ఫార్మర్స్ అధ్యక్షులు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి సొడారపు శోభన్‌బాబు, ఈదుల అశోక్, గొల్లన రాజయ్య, కంపెని ప్రతినిధులు నరేష్, కమలాకర్, రాజేంద్రప్రసాద్, రవికుమార్ రైతులు పాల్గొన్నారు.




## చిన్నపిల్లలకు వ్యాదినిరోదక టీకాలు వేయించాలి

దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త

చిన్నపిల్లలకు వ్యాదినిరోదక టీకాలు వేయిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాది గ్రస్తులను



గుర్తించాలన్నారు. టీబీ లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయించి మందులు ఇప్పించాలన్నారు. డీసీజీ వ్యాక్సెన్ పడే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో ఆశాలు సర్వే చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు. గ్రామాల్లో గర్భవతుల నమోదు చేయించాలన్నారు. ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. చైనాలో కొత్త వైరస్ వస్తుంది కావున గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖానికి మాస్కు పెట్టుకోవాలన్నారు. వేరే వ్యక్తితో కరచలనం చేయవద్దన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, డా.భరత్‌కుమార్, డా.వనమాల, డా.దుర్గారాణి, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, రజిత, కోమల, బుజ్జమ్మ, విజయలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, రాజ్‌కుమార్, ఆశాలు నిర్మళ, సరళ, సునిత, శ్రీదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

నల్లబెల్లి, జనవరి 7, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల రైతులకు యూరియా అందుబాటులో ఉన్నట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాత్కాలిక సీఈవో ఎల్లన్న



పేర్కొన్నారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో యూరియా ఉందని ఈ యూరియాను రైతులు సాగుకు ఉపయోగించుకునేందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై బిజెపి నాయకుల వాఖ్యలు సరికావు

పర్వతగిరి, జనవరి 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై బిజెపి నాయకులు రమేష్ బీధూడి వాఖ్యలు సరికాదని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో విసయం సాధించిన తర్వాత నియోజకవర్గంలో అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల తీర్చిదిద్దుతాం. అని బిజెపి నేత వాఖ్యానించారు. ఆయన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులకు, మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని విమర్శించారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య

శారజనవరి 7, ప్రభాతవార్త

వరంగల్ కలెక్టరేట్ :ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిఒచిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజా వాణికి జిల్లా ప్రజల వివిధ సమస్యలపై దరఖాస్తులు కలెక్టరకు స్వయంగా అర్జీ పెట్టుకోగా వాటిని స్వీకరించి పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఇట్టి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్




సంబంది. తా అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి లో 88 దరఖాస్తులు రాగా జడ్పీ సీఈవో కి 26, రెవె న్యూ శాఖకు 18 దరఖాస్తులు వచ్చాయి మిగతావి వివిధ శాఖ లకు సంబం ధించినవి దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.




# ప్రమాదపు అంచుల్లో వ్యవసాయం

## కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులకు ఇబ్బందులు

## పట్టించుకోని సంబందిత అధికారులు

నడికూడ,ప్రభాతవార్త:

వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చుట్టు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడం ఎపుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అనే భయాందోళనలో రైతులు పనులు చేస్తున్నారు.వ్యవసాయ భూముల వద్ద అక్కడక్కడ ఇలాంటి కంచె లేని ట్రాన్స ఫార్మర్‌లు కనపడు తున్నాయి.సంబందిత అధికారులు పట్టించుకోని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇలా ప్రమాదకంగా మారుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.పొరపాటున తగిలితే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయంటున్నారు.మనుషులతో పాటు మూగ జీవాలకు కూడా ప్రమాదమే.కొన్ని సందర్భాల్లో మూగ జీవాలు ఇలాంటి ప్రమాదాలకు గురై లక్షల విలువ చేసే జీవాలు మృత్యువాత పడిన సంఘటలు ఉన్నాయి.రైతులకు ప్రమాదాలు జరిగాయి.రైతులు పనులు క్రమంలో చూడకుండా ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ప్రమాదం జరుగుతుంది అని రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతులే కాకుండా రైతు కూలీలు భయాందోళనకు గురవుతున్నారు.అక్కడక్కడా వ్యవసాయ భూముల్లో విద్యుత్ వైర్లు కిందకు వ్రేలాడుతూ పనులు చేసేటపుడు తాకే విదంగా ఉన్నాయి.సంబందిత విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించి చర్యలు చేపట్టకపోవడంతో ఎక్కడా కూడా ట్రాన్స్ ఫార్మర్‌లకు రక్షణ ఏర్పాట్లు కనపడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రమాదపు అంచుల్లో రైతులు పనులు చేయాల్సి ఉంటుందని పలువురు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిదులు పట్టించుకొని వ్యవసాయ భావుల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ ఏర్పాట్లు ఏర్పాట్టు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

ప్రభాతవార్త సుబేదారి :

హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు,మేయర్ గుండు సుధారాణి గారు,రేగీదీతి చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి గారు,గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సమీక్షలో ముఖ్యంగా చర్చించిన అంశాలు..గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్కి. స్మార్ట్ సిటీ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించారు.భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. బండ్ ఆవరణలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటుచేసి మోలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నగరంలో పార్క్ లలో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమత్తులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు.బాలసముద్రం, పోతన నగర్ లలో ఉన్న బిజూలీది డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్ తీసుకున్న పనులను అన్నింటిని సమవుజ్జీగా ప్రారంభించాలని నిర్ణయించారు.మాస్టర్ ప్లాన్ అనుగుణంగా నగరంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా విస్తరణ పనులను చేపట్టాలని అధికారులకు ప్రత్యేక అధికారాలు జారీ.హనుమకొండ బస్టాండ్ జంక్షన్ నుంచి కాంగ్రెస్ భవన్ వరకు ఎడమ వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెడల్పు చేస్తే రోడ్డు పై ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుంది.ప్రధాన రహదారుల్లో ఉన్న భవనాలకు వెనక్కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.షాపింగ్ కాంప్లెక్స్ లలో గ్రౌండ్ ఫ్లోర్ లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ భవన్ నుంచి రెడ్డి కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పులో ఉన్న వారికి రెండుపడకల ఇళ్లు మంజూరు చేయాలని తెలిపారు.పోతన నగర్ రోడ్డు వైన్డింగ్, భద్రకాళి అమ్మవారి పార్కింగ్,పెద్దమ్మగడ్డ చివర రోడ్డు విస్తరణ పరిశీలించాలని,బాధితులు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో ఇంకా ఏమైనా ఖబ్జాలు ఉంటే అధికారులు వెంటనే దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని,రోడ్డుపై ఉన్న వారిని లోపలికి తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రధాన రహదారుల వెంట ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ప్రధానంగా రద్దీగా ఉండే దవాఖానలు,షాపింగ్ మాల్స్,హోటల్స్ లలో గ్రౌండ్ లలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మరి ముఖ్యంగా నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల భవనాలకు పార్కింగ్ సౌకర్యం ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం భక్తుల సాంద్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కల్పించకుండా ఉండేలా రెవెన్యూ,కార్పొరేషన్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్కింగ్ ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళాశక్తి కాంటీన్ లు ఇప్పటికీ నియోకవర్గంలో 3 అందుబాటులో ఉన్నాయి.మహిళలకు చేయూత ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేకంగ అమలు చేస్తున్న పథకం ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ లను నగరంలో మరిన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ ఆవరణలో,ళిగిది బస్ స్టాండ్ ఆవరణలో,రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.పశ్చిమ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ ఆటోలు 142 ఉన్నాయి.నిరంతరం డ్రైనేజీ వ్యవస్థ,చెత్త సేకరణ పనులను ఎప్పటికప్పుడు చేయాలని అధికారులకు కోరారు.నగరంలో ప్రధానంగా ఉన్న పార్క్ ల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని వెల్లడించారు.కాజీపేట నుంచి సోముడి మార్గంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు జరిగాయి.హంటర్ రోడ్డు లోని విష్ణుప్రియ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో వెంటనే సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పాలిటెక్నిక్ కళాశాల నిర్మానం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని,శంకుస్థాపన చేసి పనులను వేగవంతం చేయాలని కోరారు.కుల సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం నిధులు విడుదల,స్థల కేటాయింపు అంశాలపై చర్చించారు. మంత్రి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,అర్థవంతంగా నిర్మాణం లో ఉన్న గృహాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మరిన్ని కీలక అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేష్,మున్సి పల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,ట్రాఫిక్ ఏసీపీ ,భాను కిరణ్,రేగీదీతి ఈ ఈ భీం రావు,ఇరిగేషన్ నిని సీతారాం నాయక్,ఆర్ అండ్ బి నిని సురేష్ బాబు, హౌసింగ్ నోడల్ అధికారి రాజేందర్, తహసీల్దార్లు భావ్ సింగ్,శ్రీపాల్ రెడ్డి మరియు ఆర్ అండ్ బి,టౌన్ ప్లానింగ్,స్మార్ట్ సిటీ,విద్యుత్తు శాఖ,గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాతో బిఆర్ఎస్ డోర్ క్లోజ్..

## తొమ్మిది ఏండ్ల పాలనలోకోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారు...

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్

ప్రభాత వార్త ఎల్క్ తుర్తి

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) మాట్లాడుతూ రైతు భరోసా పై బి ఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు మేనిఫెస్టో లో మూడు ఎకరాల భూమి దళిత ముఖ్యమంత్రి.పేదలకు డబుల్ బెడ్రూమ్ లాంటివి ఎన్నికలముందు ఇన్చిన హామీలు గుర్తు చేసుకోవాలని అన్నారు రాజకీయంగా లబ్ధి పొందాలని ఉద్దేశంతో హుజరాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సాకు చెప్పి దళిత బంధు పేరుతో



హుజురాబాద్ మినహా మిగతా నియోజకవర్గాలలో ఉన్నటువంటి దళితులను తడి బట్టతో గొంతు కోసింది బిఅర్ ఎస్ పార్టీ అని అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆర్ గ్యారంటీలలో పూర్తిగా అమలు జరుగుతున్నాయని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము వడ్డీ లేని రుణాలు మహిళలకు వ్యాపార సముదాయాలు రైతు లకు ఇచ్చినటువంటి హామీలల్లో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ గత ప్రభుత్వంలో కాకుండా 24 గంటల వ్యవధిలోనే గిట్టుబాటు ధరతో పాటు ప్రతి క్వింటాకు కేటాయించిన 500 రూపాయలు కలిపి రైతుల ఖాతాలో నమోదు చేయ డమైనది అనిఈ సంధర్బంగా తెలిపారు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకుల యొక్క ఫామ్ హౌస్ లకు వ్యాపారాలకు భినామి పేర్లతో ప్రభుత్వ ఆస్తులను టీ అర్ ఎస్ మంత్రులు ఎమ్మెల్యే లునాయకులు పంచుకున్నారని మీడియాతో వివరించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయిం‌గ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో




పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# టాలెంట్ టెస్ట్‌లో కౌకొండ విద్యార్థి ప్రథమ స్థానం

నడికూడ,ప్రభాతవార్త:

తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆద్వర్యంలో ఈ నెల 4వ తేదీన హన్మకొండలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లో నడికూడ మండలం కౌకొండ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పూరెళ్ల సాయితేజ తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం సాదించాడు అలాగే ఈ నెల 21న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హన్మకొండ జిల్లా నుండి ఎంపికయ్యాడు.తమ విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాద్యాయులు సురెందర్‌తో పాటు ఉపాద్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉపాద్యాయులు,గ్రామస్తులు సాయితేజను అభినందిస్తూ ప్రశంసించారు.



# ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు

**బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందిస్తున్నామని డిఎంఅండ్ హెచ్‌వో మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న వివిధ బ్లాక్‌లను



పరిశీలించి పేషెంట్‌లకు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని పేర్కొన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఆసుపత్రికి వైద్యులు సకాలంలో విధులకు హాజరుకావాలని, ఉదయం 9గంటల వరకు ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం కావాలని, ఆసుపత్రి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో మొదటికాన్పు జరిగే మహిళలకు సాధారణ ప్రసవం జరిగే విధంగా ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో మాత్రమే మొదటి కాన్పులో సిజేరియన్ చేయాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, పిహెచ్సీ ఇంచార్జ్ డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

# కామన్‌స్కూల్ విధానాలతోనే సామాజికన్యాయం

## - ఎంఈఓ మడిపల్లి ఐలయ్య

**నర్మెట, జనవరి 7 ప్రభాతవార్త :**
కామన్‌స్కూల్ విధానాల అమలుతోనే సామాజిక న్యాయం జరుగుతుందని నర్మెట మండల విద్యాధికారి మడిపల్లి ఐలయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. మంగళవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్




(టీపీటీఎఫ్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ ంకోసం పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి టీపీటీఎఫ్ వినూత్నంగా కార్యాచరణ చేపడుతుందన్నారు. నిరంతరం విద్యారంగం సమస్యలపై ఉద్యమించే టీపీటీఎఫ్ భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయులకు దగ్గర అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్మెట జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నిమ్మ వాసుదేవరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగుండం కనకయ్య, బత్తిని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు దూడల రమేష్, కొయ్యడ శ్రీరాములు, ఉపాధ్యక్షులు కందుల నరహరి, మదూరి అంబదాస్, బి.రాజ్యలక్ష్మి, పీఎస్‌హెచ్ఎం లక్ష్మీ, శౌరిల్లు, కల్పన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత

**చిల్పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ మనుమడు రిత్విక్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుడగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.50 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి మంగళవారం ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగురమేష్, మామిడాల లింగారెడ్డి, గడ్డమీది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో మినీతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం సందర్భంగా స్వామివారికీ





108బంగారు పద్మాపుష్పలతో, అత్యంత వైభవంగా అర్చకులు పూజలు నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయ శాశ్వతధాత ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజ జరిపించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మైసమ్మ చెరువు నింపాలని ఎమ్మెల్యే కడియంను కలిసిన రైతులు

**చిల్పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మల్కాపూర్ గ్రామానికి సాగునీటి సమస్య



ఉందని ఎమ్మెల్యే కు తెలియచేశారు. మల్కాపూర్ శివారు పిచర, గుండ్లసాగర్‌శివారులో మల్కాపూర్ రైతులకు ఉపయోగం ఉన్న సాగునీటి చెరువు మైసమ్మ చెరువుకింద ఉన్న కుంటలు నింపడంవలన ఎగువప్రతానికి సుమారు వేయిఎకరాలకు నీరు అందడం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియచేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి మల్లన్నగండి కుడికాలువ నిండి నీటి జలకలతో, రైతులను ఆనందంపరిచేవిధంగా రైతులందరికి తోడుఉండి సహకరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమం లో గుర్రాల వెంకట్‌రెడ్డి, పొలాపెల్లి రంజిత్ రెడ్డి, ఎన్.మల్లేశం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి

**చిల్పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామనికి చెందిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోన్డేటర్, సాగునిటీ సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందిస్తున సందర్భంగా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో వీరితోపాటు స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ రంగుహరీష్ గౌడ్, కుంభం రమేష్, బొల్లు బిక్షపతి, మోతె రజినికాంత్, గాలి ప్రవీణ్, రచ్చరవి, కొయ్యడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

## -అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 7 ప్రభాతవార్త :**
మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని, వసతి గృహాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్టేషన్‌ఘన్పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎస్సి బాలుర, బాలికల వసతిగృహాల నిర్వహణ తీరును స్వయంగా సందర్శించి పరిశీలించారు. వసతిగృహాల ఆవరణ ఎల్లవేళలా



పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం భోజనశాలను సందర్శించారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదనంతరం సముద్రాల గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డ్‌ల నిర్వహణతీరును పరిశీలించి సక్రమంగా నిర్వహించాలన్నారు. నర్సరీని సందర్శించి మొక్కలకు సంబందించిన బ్యాగ్‌లను పరిశీలించి ఫిల్లింగ్ సరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ డి.ఈ., ఈ.ఎస్.ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.


# రైలుకింపడి వ్యక్తి ఆత్మహత్య

**రఘునాథపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :**
రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంకు చెందిన మరాటి యాదగిరి (56) అనే వ్యక్తి రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందేవాడని, మృతుడికి భార్య, పిల్లలు ఎవరు లేరని రామన్నగూడెం వాసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రి మర్చ్యూరికి తరలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు.



# కళాశాల విద్యార్థులకు మెడిటేషన్

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**
త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి పరీక్షలకు సిద్ధం చేసే దిశగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడిటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారా ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకుడు ఎం కుమార్ విద్యార్థులతో మెడిటేషన్ సాధన చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులకు చదివింది గుర్తుండాలంటే యోగా తప్పని అవసరంగా చేసుకోవాలన్నారు. హెల్ప్ కార్యక్రమంలో భాగంగా ఈ మెడిటేషన్ సాధన ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్‌గా వచ్చిన లెక్చెరర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని నాగుర్లపల్లి గ్రామం నుంచి పర్శునాయక్‌తండా వరకు ఎస్టీఎస్‌డిఎఫ్ నిధుల నుంచి రూ.2కోట్ల 50లక్షలు మంజూరి కాగా మంగళవారం రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమం కోసం ముందుకు పోతుందన్నారు. ఇచ్చిన హామీలు విజయవంతంగా అమలవుతున్నాయనే అక్కసుతో టిఆర్ఎస్ నాయకులు అర్థం లేని ఆందోళనలు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన అభివృద్ధి ఆగదని నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులో 14రకాల నిత్యవసర సరుకులు అందించాలి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను చౌక ధరలకు అందించాలని సంక్రాంతి పండుగకు సన్న బియ్యం సరఫరా చేయాలని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి తహసీల్దార్‌కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక సకాలంలో అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఈ క్రమంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజానీకం కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, ధరలు నియంత్రిస్తామని, నిత్యవసర వస్తువులను చౌక ధరలకు రేషన్ షాపుల ద్వారా అందిస్తామని, సన్న బియ్యం తక్షణమే అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. లేని పక్షంలో మహిళలను సమీకరించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు చొప్పరి పద్మ, మైదం పద్మ, నాయకురాళ్లు గనిపాక బిందు, విజయ, సమ్మక్క, లక్షి, పుష్ప, జయలక్ష్మి, పిట్టల పద్మ, విమల పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో ప్రయివేటు హాస్పిటల్స్ చేస్తున్న దోపిడిలో భాగంగా ఓపి అనస్థిషియా ఫీజులు పెంచడం జరిగిందని ఈ ఆలోచనను వెనకకు తీసుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై ఆందోళనలు చేపడుతామని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ హెచ్చరించారు. సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ సమావేశం ఇప్ప సతీష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండా, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని వైద్యం కోసం హాస్పిటల్‌కి వచ్చిన పేషంట్లని నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని, కొన్ని హాస్పిటల్స్‌లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ పీఆర్వోలను పెట్టుకొని ఆర్ఎంపిల దగ్గరికి వెళ్లి మా హాస్పిటల్స్‌కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమీషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడి చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నర్సింహారాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## డిటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఎంఈవో బైరి సరళ, అలాగే రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన క్యాలెండర్ విద్యారంగంలో దిక్సూచిలాగా పనిచేస్తుందన్నారు. అలాగే డీటీఎఫ్ ఎల్లప్పుడు ఉపాధ్యాయుల పక్షాన నిలిచి సమస్యల సాధనకై కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎల్లప్పుడు ఐక్యను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, డిటిఎఫ్ సభ్యులు కప్పల కొమురయ్య, పడిదెం కట్టస్వామి, ఉమాశంకర్, యాకయ్య, స్వామి, వెంకటేశ్వర్లు, వీరన్న, మంజుల రాణి, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. అమీనాబాద్ మోడల్ పాఠశాల వైస్ చైర్మన్ గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి(50) అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. హన్మకొండలో చికిత్స చేయించగా పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరళించారు. అప్పటికే ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూనే మృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపిపి జక్క అశోక్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామిలు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం మహేందర్, సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు పెండ్లి రాజేందర్, తోటకూరి రాజేష్, పెంతల రవి, గూడ కుమారస్వామి, సింగిరెడ్డి మల్లయన, అరిగెల రాజు, ఎలుగాల చిన్నమల్లయ్య, పెండ్లి కుమారస్వామి తదితరులు ఉన్నారు.



-తండ్రికి కూతురు తలకొరివి...


కాగా మృతునికి భార్య సంధ్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులు లేకపోవడంతో పెద్ద కుమార్తె బ్రాహ్మణి తండ్రికి తలకొరివి పెట్టింది. అందరితో అన్యూన్యంగా ఉండే లక్ష్మణమూర్తి అకాల మరణంతో విషాదచాయలు అలుముకున్నాయి. కూతుళ్ల రోధనతో పలువురు కంటతడిపెట్టారు.

## రైతులను మోసం చేసింది ఎవరో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి

### -టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జనవరి 7, ప్రభాతవార్త

పది సంవత్సరాలు అధికారంలో ఉండి లక్ష రూపాయలను నాలుగు దఫాలలో మాఫీ చేస్తామని రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే గడిచిన పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి ఏ ఒక్క రైతుకైనా రుణమాఫీ చేశారా? ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతులు రెండు లక్షల రుణమాఫీ చేసి ఇచ్చిన మా నెరవేర్చిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే వరి ఉరి అని చెప్పి రైతులను మోసం చేసింది మీరన్నారు. ఈ రోజు మా ప్రభుత్వంలో వరి వేసిన రైతులకు పత్తి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ధరణి పేరుతో రాష్ట్రంలో అనేక మంది రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే. ఇప్పటికైనా నర్సంపేట నియోజకవర్గ రైతుల్లరా చిల్లర మాటలతో గతంలో మోసం చేసిన టిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.






# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తా

భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త: తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం వదులుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఆయన జయంతి ,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్ ,రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి , ఇప్పకాయల నరసయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిపాక ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొద్దుల శంకర్, విక్రమ్ సేన, రాష్ట్ర రైతు విభాగం నాయకులు తుమ్మ రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు సామల శ్రీనివాస్ ,శేఖర్ నాని, సుభాష్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ శీను కార్యదర్శి దుబాసి రాజం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి క్యాతం అనిల్ కుమార్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, నాయకులు క్యాతం మహేందర్, దుబాసి సమ్మయ్య ,రాచర్ల శ్రవణ్, తాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నిమ్మల స్వామి

టేకుమట్ల జనవరి 7 ప్రభాతవార్త: టేకుమట్ల బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నిమ్మల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ తెలిపారు. మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి ఆదేశాల మేరకు. టేకుమట్ల బి ఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా నిమ్మల స్వామి ఎన్నిక చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా తుమ్మల నాగరాజు, మేకల మొగిలి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా సరికొమ్ముల ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా బూస శీను, కోశాదికారిగా, మాట్ల వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా ఆకోజ్ వర్దాచారి, మామిండ్ల ఎల్ల స్వామి, బండెల శ్రీనివాస్, మారేపల్లి రాయ కొమురయ్య, అభిరాజ్, కార్యవర్గ సభ్యులుగా తూర్పాటి రాములు, తిప్పన వేణి రాజయ్య, శెట్టి మొగిలి, హేమ వీరయ్య, రామ్ కుమార్ స్వామి, మచ్చ పోషాలు ఎన్నికైనట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల స్వామి మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మండల ఉపాధ్యక్షులు బొద్దు సదానందం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతన వేణి ఐలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, రెడ్డి రాజుల రాజు, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభినందనలు తెలిపిన ఐఎన్‌టియుసి నాయకులు

భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిషన్ సభ్యులుగా రాష్ట్ర రాజధానిలో పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని భూపాలపల్లి ఏరియాకి చెందిన ఐ ఎన్ టి యు సి నాయకులు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యుల స్వీకార మహోత్సవానికి ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ , కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి.మధుకర్ రెడ్డి నాయకత్వంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారా మహోత్సవము కార్యక్రమం లో భూపాలపల్లి ఏరియా నాయకులు పాల్గొన్నారు. సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట త్యాగరాజన్ ,రఘుపతి రెడ్డి , జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్ , బ్రాంచ్ సెక్రటరీలు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, కుదుదుల శంకర్ ,సెంట్రల్ నాయకులు వేణుగోపాల్ ,రత్నం సమ్మిరెడ్డి , నరెడ్ల సంపత్, నాయకులు మండల శ్రీనివాస్ , సజ్జనపు స్వామి పాల్గొనడం జరిగినది.

## బిఆర్ఎస్ గోపాలపురం గ్రామ కమిటీ ఎన్నిక

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త: మండలంలోని గోపాలపురం గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి లు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు లు తెలిపారు. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా కొండా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ నాగరాజు, ఉపాధ్యక్షులుగా మాట్ల భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీరామ్ సదయ్య, అలాగే యూత్ అధ్యక్షుడిగా అంబాల రాజు, ప్రధాన కార్యదర్శిగా కోరు కొప్పుల ప్రసన్న కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జిగా ఏరుకొండ రఘు, పైడిపాల సురేష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా సంజీవ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా మామిడి శెట్టి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాట్రేవుల కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెర రాజు, గొల్లపల్లి రాజు, భాస్కర్, రమేష్, వెంకటేష్, పవన్, సృజన, ప్రవీణ్, అంబాల రమేష్, అనిల్, దినేష్ ,శంకర్, బిక్షపతి ,ఓంకార్, సురేష్, సారయ్య, జితేందర్, అశోక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త:



క్రీడాకారులు , క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, జాతీయస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ చిట్యాల యూనిట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడా స్థాయి పోటీలను మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. క్రీడాకారులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కబడ్డీ ఆట ఆడి ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు. పాఠశాల దశ నుంచి క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం అలవాటుతుందని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకుంట రామయ్య పల్లి మాజీ సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ బహుకరించిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా యువజన శాఖ క్రీడా అధికారి చిర్రా రఘుగౌడ్, మండల వైద్యాధికారి మోనిక, ఏబీవీపీ విభాగ్ సంఘటన బాధ్యులు కుంట హర్షవర్ధన్, సీఐ మల్లేష్ , సివిల్ సప్లై గోదాం ఇంచార్జి గంగాధరి రాజు, ఏబీవీపీ జిల్లా నాయకుడు రాజ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా కోటగుళ్లలో స్వచ్ఛభారత్

గణపురం జనవరి 7 ప్రభాతవార్త



వివేకానందుని జయంతి ని పురస్కరించుకుని అ ఖిలభారత విద్యార్థి పరిషత్ గణపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాకతీయుల కలక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సాంబరాజు మాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం హిందూ ధర్మ రక్షణ కోసం స్వచ్ఛ దేవాలయం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## వంట వార్పుతో అమాలి కార్మికుల నిరసన

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త :



ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలుపరిచి, ఆదుకోవాలని సివిల్ సప్లై హమాలి కార్మికుల సంఘం నాయకులు సరిగోమ్ముల సురేష్, శీలపాక నాగరాజు, బండారి మధు లు కోరారు. ఈ మేరకు డిమాండ్ల పరిష్కారం కోసం సివిల్ సప్లై హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సివిల్ సప్లై గోడౌన్ వద్ద వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. నవంబర్ నెలలో ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు కటుకూరి కుమార్, దాసారపు సాంబయ్య, కటుకూరి శ్రీనివాస్, జన్నె సుమన్, కానీ ఈరోజు గుర్రపు నరసయ్య, ములుగూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

భూపాలపల్లి రూరల్ , జనవరి 7, ప్రభాతవార్త : విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మోరంచపల్లి వాగు సమీపంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. సానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి ఎస్ఎం గ్రామానికి చెందిన మోతే సాంబయ్య (55) వ్యవసాయంతో పాటు ఎలక్ట్రిషియన్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు మోటరు రిపేరు వచ్చింది. దీంతో అట్టి మోటారును రిపేరు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు షాట్సర్క్యూట్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరుకుమారులు ఉన్నారు. ఈ మేరకు మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు..

# ఎన్‌పిఎస్‌ఎస్ యాప్ ద్వారా తెగులను సులభంగా గుర్తించవచ్చు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల**



మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి7,ప్రభాతవార్త: ఎన్‌పిఎస్‌ఎస్ మొబైల్ యాప్ ద్వారా తెగులను సులభంగా గుర్తించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎం.విజయనిర్మల తెలిపారు. మంగళవారం ప్రగతిశీల రైతులకు ఎన్‌పిఎస్‌ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా సకాలంలో తెగులను గుర్తించి తక్షణ నియంత్రణ చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇది పురుగుమందుల ధరలను తగ్గిస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలను పొందవచ్చని సూచించారు. అనంతరం మొబైల్ అప్లికేషన్ విధానం తెలుసుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హైద్రాబాద్ నుండి ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌లు సునిత, వెంకటరెడ్డి, అసిస్టెంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌లు ఉదయ్‌శంకర్, బసవాన్నప్పలు పాల్గొనగా మహబూబాబాద్ నుండి జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, మోహన్, రాజులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథిరెడ్డి**

మహబూబాబాద్,జనవరి7,ప్రభాతవార్త:




అంగన్వాడి టీచర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడి టీచర్లతో కలసి కలెక్టరేట్ ఎధుట ధర్నా నిర్వహించి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరితో కలసి ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. సమ్మెకాలపు వేతనాలు చెల్లించాలని, పనిబారం తగ్గించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్వాడిల సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించాలని లేనియెడల ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినర్సమ్మ, లలిత, సౌమ్యశ్రీ, పద్మ, శివమ్మ, సరిత, భానుమతి, స్వప్న, మహాలక్ష్మి, కవిత, రాజ్యలక్ష్మి, సక్కుబాయి, శారధ, యాకలక్ష్మి, పెరుకు కుమార్, వెలుగు శ్రావణ్, రమేష్, నాగార్జున, వికాస్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షునిగా సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్,జనవరి7,ప్రభాతవార్త:



తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షునిగా మంగళవారం కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్ సాంస్కృతిక సారథి సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం కంబాలపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా కృషిచేయడం జరుగుతుందన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొమురే వెంకన్న, గద్దె రాంనర్సయ్య, రవీందర్‌గౌడ్, ఐలేష్, వెంకన్న, జిన్నా, సురేష్, యాది, ప్రవీణ్, అనిల్, యుగందర్, నరేష్, పాషా, అంజలి, రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, కవిత, సిందూజా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశా దినోత్సవం

**మహబూబాబాద్,జనవరి7,ప్రభాతవార్త:**మహబూబాబాద్ జిల్లాలోని బలపాల పిహెచ్‌సిలో జిల్లా డియంహెచ్‌వో ఆదేశాల మేరకు ఆశాడేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పోగ్రాం ఆఫీసర్ లక్ష్మినారాయణ, డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మలు మాట్లాడుతూ నార్మల్ డెలివరీలను ప్రొత్సహించేలా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. సాధారణ ప్రసవాలపై దృష్టిసారించాలన్నారు. లింగ నిర్ధారణ చట్టరిత్యానేరం అన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ జరుగకుండా నిఘా పెట్టాలన్నారు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలసిన ఎమ్మెల్యే, సొసైటి చైర్మన్

బయ్యారం,జనవరి7,ప్రభాతవార్త:



నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డిని, తెలంగాణ బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌ను కలసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, వేల్పుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం సింగు దంపతులు చేసిన కృషి అభినందనీయం

మహబూబాబాద్ టౌన్,జనవరి7,ప్రభాతవార్త:



పేద ప్రజల కోసం సింగు దంపతులు చేసిన కృషి అభినందనీయమని సిపిఐ నాయకులు సింగు నర్సింహరావు అన్నారు. మంగళవారం సింగు సత్తెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర వీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగు శ్రీనివాస్, రమేష్, కీర్తి సురేందర్, శ్రీలత, అంజయ్య, పద్మ, సిపిఐ నాయకులు రేషపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త:



ఉచిత గర్భకోశ వ్యాది చికిత్స శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ హెచ్.మనోహర్ కృష్ణకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బీచ్‌రాజుపల్లి గోపాల్‌మిత్ర సెంటర్ పరిధిలో పురుషోత్తమాయగూడెంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 98పశువులు రాగా 22ఎదకురాని, 39దూడలకు నట్టల నివారణ మందులు, 14గర్భకోశ వ్యాదులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.అనిల్, ఎం.శ్యామ్, జి.లక్షాధికారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి

**-డిఈవో రవీందర్‌రెడ్డి**

బయ్యారం,జనవరి7,ప్రభాతవార్త:



పదోవతరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో దాతలు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరు కావాలన్నారు. యూనిట్ వారిగా పరీక్షలు వ్రాయాలన్నారు. లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్‌ను సమర్ధవంతంగా పాఠశాలలో నిర్వహించాలన్నారు. ప్రతి ఉపాద్యాయుడు విషయాల వారిగా విద్యార్థులను దత్తత తీసుకొవడమనే అంశాన్ని ప్రతి పాఠశాలలో విదిగా పాటించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు రోజువారి నోట్స్‌తో పాటు దాతలు అందజేసిన స్టడీ మెటిరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 10శాతం జీపిఏ సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవెంద్రచారి, ఎంఎంఓ అజాద్, డిసిజిఓ విజయకుమారి, ఉపాద్యాయులు బిక్షం, ధనుంజయ, లక్ష్మినారాయణ, దస్తగిరి, రవీందర్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, అరుణ, శోభకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పొడు భూముల్లో విద్యుత్ లైన్ల మంజూరికై పరిశీలన

**-డిఈ విజయ్‌కుమార్**

బయ్యారం,జనవరి7,ప్రభాతవార్త:



మండలం లోని నామలపాడు పంచాయతీ ధర్మాపురం గ్రామంలో ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుం టున్న పొడుభూముల్లో విద్యుత్ లైన్ల మంజూరికై మంగళవారం జిలీల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో డిఈ విజయ్‌కుమార్ పరిశీలించారు. సదరు పొడుభూమిలోని 452లో 2వేలకు పైగా ఎకరాల్లో 60ఏళ్లుగా వర్షాదారంపై ఆధారపడి సాగుచేసుకుంటున్నామని, విద్యుత్ సౌకర్యం లేక వ్యవసాయానికి ఇబ్బందులు పడుతున్నామని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేను కోరగా వారి ఆదేశాల మేరకు విద్యుత్ లైన్ల మంజూరికై సర్వే నిర్వహించారు. ఎమ్మెల్యేతో మాట్లాడి అతి త్వరలో పొడుభూములకు విద్యుత్ లైన్లు మంజూరి చేస్తామని తెలిపారు. తమ 60ఏళ్ల కల సాకారం అవుతుందని గిరిజనులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, డిఈ విజయ్‌కుమార్‌కు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, వీరభద్రం, సైదులు, రఘుపతి, రాంమ్మూర్తి, జంపన్న, రాందాసు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామిలు అమలు చేయాలి

కురవి,జనవరి7,ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహాశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఏ ఒక్క హామిని పూర్తిస్థాయిలో అమలు పరుచలేదన్నారు. గ్రామాల్లోని ప్రజలు రేషన్‌కార్డులు లేక, ఆసరా పెన్షన్‌లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేసి నిరుపేదలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేడి కోటయ్య, సుధాకర్, కిషన్, వెంకన్న, వెంకన్న, మల్లయ్య, సత్యం, పిట్టల వెంకన్న, నాలం వెంకన్న, మల్లయ్య, జ్యోతిబసు, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, భగత్, వీరేందర్, రంజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయం ముందు బైటాయింపు

నర్సింహులపేట,జనవరి 7, ప్రభాతవార్త
మాజీ సర్పంచ్ భర్త పంచాయతీ కార్యదర్శిని దూషించాడని ఎంపిడిఓ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని గోల్‌బొడ్కా తండాకు చెందిన మాజీ సర్పంచ్ బాదవత్ సరోజ భర్త కిషన్‌నాయక్ జిపి కార్యదర్శిపై దుర్భషలాడాడని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ప్లెకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌నాయక్ మాట్లాడుతూ గోల్‌బొడ్కా



తండాకు చెందిన మాజీ సర్పంచ్ భర్త కిషన్‌నాయక్ గత కొంత కాలంగా తనను వేధిస్తూ, గ్రామ పంచాయతీ నుండి తీర్మాణాలు, పనుల నిమిత్తం నిధులు రావాలని అడగటం జరిగిందన్నారు. పనుల చేయకముందే రూ. 2లక్షల50వేలు అడ్వాన్సుగా తీసుకున్నారన్నారు. పాత పనులకు రికార్డుల చేయించి తనకు అప్పగించకుండా డబ్బులు ఇంకా రావాలని అడుగుతున్నాడని, పాత బిల్లులకు సంబందించిన రికార్డులు సమర్పించాలని కోరితే కఠిన పదజాలంతో దూషిస్తూ, చెప్పుతో కొడుతా, గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలతో కొట్టిస్తానని, చంపుతానని బెదిరిస్తున్నాడని ఈ విషయంను రాత పూర్వకంగా పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## తొర్రూరు వార్త

## అనుమతులు లేని ఇసుక తరలిస్తే చర్యలు

నర్సింహులపేట,జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని ఆకేరువాగు ప్రాంతం నుండి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ చప్పిడి నాగరాజు హెచ్చరించారు. మండలంలోని జయపురం గ్రామం నుండి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అఖీల్, రెవిన్యు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త:




రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను, రైతులను, నిరుపేదలను విస్మరించిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉల్లెపల్లి, వీరారం, తాళ్లఊకల్ గ్రామాల్లో 1992భూ సీలింగ్ మిగులు భూములు దళితులకు పట్టాలు ఇచ్చి నేటి వరకు అట్టి భూములను వారికి చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గుండెపూడి, ఆనేపురం, రాంపురం, చిల్లంచర్ల, విస్సంపల్లి గ్రామాల్లో ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలన్నారు. ఇటీవల వరదలకు దెబ్బతిన్న చెరువు కట్టను, రహదారులను, బ్రిడ్జిలను మరామత్తు చేయాలన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, రాజశేఖర్, లక్ష్మారెడ్డి, రమేష్, ఎల్లమ్మ, వెంకటమ్మ, లక్ష్మారెడ్డి, షరీఫ్, ఉప్పలయ్య, ఒర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు కామారెడ్డిలో ఇచ్చిన బిసి డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు బి. లింగ్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు దొడ్డారపు సైదులకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసిలకు 23శాతం ఉన్న రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. కుల గణన బిసి కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రిజర్వేషన్ పెంచాలన్నారు. గొల్లకుర్మలకు రెండవ దశ గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. గౌడకులస్థులకు మద్యం షాపుల లైసెన్స్‌లో 15శాతం ఉన్న రిజర్వేషన్‌ను 25శాతానికి పెంచాలన్నారు. రజక యువతకు పట్టణాల్లో ల్యాండ్రీమెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు 10లక్షల రుణసహాయం చేయాలన్నారు. పద్మశాలిలకు లూమ్స్ పరికరాలను 90శాతం సబ్సిడితో ఇవ్వాలన్నారు. లేనియెడల దశలవారి ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల నాగరాజు, జనార్ధన్, శ్రీనివాస్, అనిల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన రాజకుమారి

మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త:



నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్-2025లో భాగంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను హైద్రాబాద్‌లోని ఈ నెల 4,5న నిర్వహించారు. ఈ క్రీడల్లో మరిపెడ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రాజకుమారి 100మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం పొంది బంగారు పథకం, లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం పొంది బంగారు పథకం, ట్రిపుల్ జంప్‌లో మూడవస్థానం పొంది రజత పథకంతో మొత్తంగా మూడు పథకాలు సాధించారు. ఈ నెల 31నుండి ఫిబ్రవరి 3వరకు జరిగే నేషనల్ మీట్‌కు అర్హత సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతరావు, ఉపాధ్యాయ బృందం, బొకే అందజేసి శాలువాతో సత్కరించారు.

## సివిల్ సప్లయ్స్ హమాలీల సమ్మె విరమణ

కేసముద్రం, జనవరి 7, ప్రభాతవార్త



గడచిన వారం రోజులుగా సివిల్ సప్లయ్ హమాలీలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ తెలిపారు. సివిల్ సప్లయ్స్ హమాలీలు ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేస్తూ వెంటనే జిఓ విడుదల చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 1 నుండి చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం స్పందించి డిమాండ్ల పరిష్కారం దిశగా సానుకూలత వ్యక్తం చేయడంతో సమ్మె విరమణ జరిగినట్లు తెలిపారు. జలసౌధ ఇరిగేషన్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్‌రాజ్ తదితరులతో కూడిన బృందం కలిసి అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను పెంచుతూ చర్యలు తీసుకోవాలని కోరిన నేపథ్యంలో అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి రెండు రోజుల్లో జిఓ విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు ప్రకటించారని భాస్కర్ తెలిపారు. చర్చల సందర్భంగా వేతన ఒప్పంద ప్రకారం పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని, స్వీపర్లకు, హమాలీలకు యూనిఫామ్ కుట్టుకూళ్లతో సహా అందజేయాలని, బోనస్ రూ. 7500లు చెల్లించాలని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ విలువ మొత్తం రూ. 900లకు పెంచాలని చేసిన డిమాండ్‌కు కూడా మంత్రి సానుకూలంగా స్పందించి ఒప్పందం ప్రకారం అన్ని అమలు చేస్తామని, ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారని తెలిపారు. సమ్మె విజయవంతానికి సహకరించిన హమాలీ సోదరులందరికి భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.

## జర్నలిస్టును హత్య చేసిన దోషులను శిక్షించాలి

నెల్లికుదురు,జనవరి 7, ప్రభాతవార్త



అవినీతిపై వార్తలు వెలితీసి రాసినందున ముఖేష్ చంద్రకర్ హత్య అత్యంత హేయమైన చర్య అని డిఎంజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డ అశోక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చత్తీష్‌ఘడ్ రాష్ట్ర జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యను డిఎంజేయు పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, దుండగులను గుర్తించి ప్రభుత్వం కఠిన శిక్ష విధించి, జర్నలిస్టులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

చిన్నగూడూరు,జనవరి 7,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని చిన్నగూడూరు ఎస్సై జె. ఝాన్సీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించొద్దని, అతివేగంగా వాహనాలు నడుపరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసి అర్చన

మరిపెడ,జనవరి7,ప్రభాతవార్త:
మహావిష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నల్లన్ చక్రవర్తులు, లక్ష్మి నర్సింహచార్యులు, రఘురాంశర్మల ఆధ్వర్యంలో గోదాదేవి, రంగనాధులకు ప్రత్యేక పూజలు, లక్ష పుష్ప తులసి అర్చన చేశారు. అనంతరం భక్తులు సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్రం, సౌందర్యలహరి పారాయణంతో పాటు గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిష్కల్మమైన మనస్సుతో కొలిచి కోరినంతనే భక్తి మాత్రం చేత స్వామిలో లీనమైన గోదాదేవి నేటి తరానికి మార్గదర్శిగా నిలిచిందని అర్చకులు తెలిపారు.

# అదనపు గదులకు 38 లక్షలు మంజూరు చేసిన మంత్రి సీతక్క

కొత్తగూడ జనవరి 7 ప్రభాతవార్త :
మండలం గోవిందాపూర్ కి చెందిన గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులం కు అదనపు గదుల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ



మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారు 38 లక్షలు నిధులు మంజూరు చేశారు.అదనపు గదుల నిర్మాణం కోసం కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య (అధికార ప్రతినిధి) మంత్రి ఆదేశాల తో సోమవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకారబోయిన మొగిలి, ఎక్స్ ఎంపీపీ భానోత్ విజయ రూప్సింగ్, ఎక్స్ వైస్ ఎం పి పి కాడబోయిన జంపయ్య,గోవిందాపూర్ మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్,కాయితోజు ఉపేంద్ర చారి మండల నాయకులు,ఇర్ప కొమ్మయ్య, ఏళ్లబోయిన కొమురయ్య, గురుకులం ప్రిన్సిపాల్ కళ్యాణి మేడం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ మోడల్ క్వశ్చన్ బ్యాంక్ బుక్స్ పంపిణీ

డాక్టర్ పులుసం సాంబయ్య

కొత్తగూడ జనవరి 7(ప్రభాత వార్త :



మండలం లో నీ ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటుగా ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ మోడల్ క్వశ్చన్ బ్యాంక్స్ ను సొంత ఖర్చుతో ఉచితంగా అందజేశారు. ఇంగ్లీష్ భాష అనేది గ్లోబల్, ఇంటర్నేషనల్, లింక్, లైబ్రరీ లాంగ్వేజ్ కావున చాలా కష్టపడి చదవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకోసమే పదవ తరగతి ఆంగ్లం లో 10/10 జి పి ఎ సాధించుటకు ఈ మోడల్ పేపర్స్ విద్యార్థులకు ఎంతగానో దోహద పడతాయని డాక్టర్ పులుసం సాంబయ్య అన్నారు. ఈ పదవ తరగతి ఇంగ్లీష్ మెటీరియల్ ను మా ఎదుళ్లపల్లి పాఠశాల విద్యార్థులకు అందించినందుకు గాను డాక్టర్ పులుసం సాంబయ్య ను కొత్తగూడ మండల విద్యాశాఖధికారి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు యండి మస్తాన్ , వెంకటేశ్వర్లు, ధనసరి అంజయ్య,నాంపల్లి కృష్ణ మోహన్,సుజాత,రామస్వామి, ఎలెంద్ర పాల్గొన్నారు.

# ముసలమ్మ సన్నిధి లో జ్యోతక్క జన్మదిన వేడుకలు

కొత్తగూడ జనవరి 7 ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం గుంజేడు ముసలమ్మ సన్నిధి లో బర్త్ డే కేక్ కట్ చేసి ముసలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని నెహ్రూ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ,ములుగు నియోజకవర్గా అభివృద్ధి కోసం జ్యోతక్క అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.రానున్న రోజుల్లో జ్యోతక్క నాయకత్వం లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామన్నారు.ఈ కార్యక్రమ మండలపార్టీ నాయకులు భూపతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న,బంగారి నరేష్,అజ్మీరా రాజన్న, బానోత్ రవీందర్,బానోత్ నరేష్, బానోత్ రమేష్, రావోజి నాయక్.తదితరులు పాల్గొన్నారు



# AEWCA మహబూబాబాద్ జిల్లా నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కర ణ

కొత్తగూడ జనవరి 7 ప్రభాత వార్త :
మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం వద్ద ఆదివాసి ఉదోగుల సంక్షేమ సాంస్కృతిక అసోసియేషన్ (తినివిదితి) నూతన క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధా కార్యదర్శులు



వట్టం సాయిలు, కాక నర్సయ్య ఆద్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి.లక్ష్మి నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు దనసరి అంజయ్య, చుంచ సారయ్య మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగులందరు వారి యొక్క బి.ఓ లను, హక్కులను మరియు సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండల బాధ్యులు. వాసం కిషందర్ జజ్జరి శివకృష్ణ, చుంచ శ్రీనివాస్ ,సువర్ణపాక సమ్మయ, రామ్ చందర్ , వజ్జ సుభోష్, నర్సింగరావు, పెనుక లక్ష్మణ్, వాసం నర్సయ్య, బంగారి ఆదిలక్ష్మి, ఆలూరి సరస్వతి, కంగాల లక్ష్మీ నర్సు, పులుసం కృష్ణ, తినక రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు ఇవ్వాలి 51 జీవోను రద్దు చేయాలని ఎంపీడీవోకి వినతి

కొత్తగూడ జనవరి 7 ప్రభాత వార్త :
పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, 51 జీవోను రద్దు చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రాన్ని జిపి కార్మికులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కల్తీ రమణయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి,2వ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి, జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరిల వారిగా చెల్లించాలి,జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి,పాత కేటగిరి వారిగా కొనసాగించాలి, కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి,అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలి,పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలి,ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి కూడా వేతనాలు చెల్లించాలి,గ్రామ పంచాయతీలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలి,కార్మికులందరికీ ఇందిరమ్మ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షుడు కల్తీ రమణయ్య,ఈర్ప శీను,సుమన్, వేణు మరియు జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న ముస్కు రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాపయ్య ,వెంకటేష్ , జలంధర్ చారి ,ధర్మయ్య, రామయ్య,పాపయ్య







# మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయ వంతం చేయాలి


కొత్తగూడ జనవరి 7 ప్రభాతవార్త :
ఈ నెల 19వ తేదీన మానుకోటలో జరిగే ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని ఉద్యమ కారుల ఫోరం(గిగినీ) కొత్తగూడ మండల అధ్యక్షుడు బోనాల ప్రవీణ్ చారి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను మనుకోటకు రాకుండా ఏవిదంగా అడ్డుకుని ఉద్యమకారులు ఐక్యంగా ఏవిదంగా ఉన్నారో అలాగేమన ఆత్మగౌరవం, సంక్షేమం, కోసం ఉద్యమకారులందరు ఐక్యంగా జాతరాలగా మానుకోటకు తరలి వచ్చి ఆ రాళ్లను ముద్దాడి రావాలని పిలుపునిచ్చారు.



ఆనాటి ఉద్యమ సమయంలో ప్రతి ఇంటి నుంచి ఏ విధంగా వచ్చారో ఈ యొక్క ఉద్యమ కారుల ఆత్మగౌరవ యాత్ర కు కూడా ప్రతి ఇంటి నుండి ఒకరుగా, లక్షలాదిగా తరలి వచ్చి ఈ యాత్ర ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో లో పెట్టిన 250 గజాల స్థలం, జార్కండ్ తరహాలో పెన్షన్ సౌకర్యం 25 వేలు ఉద్యమకారుల కు గుర్తింపు కార్డులు,10వేల కోట్లతో సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే గత పది సంవత్సరాలు గా తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకున్న నాధుడే లేడని,ప్రభుత్వం ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.ఉద్యమ కారులు ఎవరూ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని

# విధుల్లో చేరిన సమగ్రశిక్ష సిబ్బంది

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త
తమ డిమాండ్ల పరిష్కారం కొరకు నెల రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్రశిక్ష సిబ్బంది తమ సమ్మెను విరమించుకున్న నేపథ్యంలో మంగళవారం మండలానికి చెందిన సిబ్బంది విధుల్లో చేరారు. ఈమేరకు సమ్మెలో భాగస్వాములైన ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్పిలు, కెజిబివి బోధన సిబ్బంది అదేరోజు గూడూరు మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓ రవి కుమార్‌ను కలిసి విధుల్లో చేరుతున్నట్లు పత్రాలు అందజేసారు. ఉద్యోగుల



జెఎసితో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో ఉద్యోగులు తమ సమ్మె విరమించుకొని విధుల్లో చేరినట్లు ఎమ్మీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సిఆర్‌పిలతో పాటు సిఆర్‌టిలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులపై సమీక్ష

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త
మండలంలో ఉపాధి పనులపై డిఆర్‌డిఓ మధుసూధన్‌రాజు మంగళవారం సమీక్షించారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ టిఏలు, ఎఫ్ఎలు, పంచాయతి కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం కింద మండలంలో చేపట్టాల్సిన పనులను యాక్షన్‌ప్లాన్ ప్రకారం త్వరలో ప్రారంభించాలని, గతంలో ప్రతిపాదించి ఇంకా ప్రారంభం కాని పనులను కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. గ్రామపంచాయతీల వారీగా ఉపాధి పనుల నిర్వహణ తీరుపై ఆయన సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)ను సందర్శించిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పర్యవేక్షణ అధికారి

## ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి పలు సూచనలు




**ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) జనవరి 7:**
ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ నియమించిన పర్యవేక్షణ అధికారి శ్రీ టి.యాదగిరి గారు సందర్శించారు. ఈ సందర్శనలో కళాశాల తరగతి గదులు, ల్యాబరేటరీలు సందర్శించడం జరిగినది. అధ్యాపకులతో అకాడమిక్ మీటింగ్ నిర్వహించి కళాశాలలో ఫలితాలు పెంచుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలను బలోపేతం చేయడానికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య గారు తీసుకున్న చర్యలను విద్యార్థులు మరియు అధ్యాపకులకు తెలియజేస్తూ, ఈ సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివే విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఇందుకోసం రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. అలాగే కళాశాలలో నిర్వహించే స్టడీ అవర్స్ ను అందరు విద్యార్థులు వినియోగించుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని విద్యార్థులను కోరారు. కళాశాలకు హాజరు కాని లేదా తక్కువ శాతం హాజరు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని కళాశాలకు రప్పించే ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ గారిని మరియు అధ్యాపకులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ గోపాల్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఆర్ శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు కష్టంతోనే పైకెదగాలి

**ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తూనే, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి**

**రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో మెగా జాబ్ మేళా**

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**
ములుగుజిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పి,ఎస్,ఆర్.ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈ,జీ ఎం,ఎం. సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి.జి.ఎం.ఎం. స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐ,టి,డి,ఏ, పి.ఓ. చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలో నిరుద్యోగులను గుర్తించి, ప్రఖ్యాతిగాంచిన కంపెనీల ప్రతినిధులు ముందుకు వచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి చూపడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఇదే తరహాలో గత సంవత్సరం జూలై నెలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉపాధి జీవన ఉపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడి సాధించాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 250 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు చేయడం అవమానంగా భావించవద్దని, ఆయా కంపెనీలలో కష్టపడుతూ, ఉన్నత స్థాయికి ఎదిగి మరో నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓ గా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగులుముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేడు 12 వేల 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉద్యోగ అవకాశాలు రాని పక్షంలో నిరుద్యోగులు నిరాశ చెందకుండా పుస్తక పట్టణ చేస్తూ వివిధ అంశాలపై అవగాహన కల్పించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం వివిధ 48కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పాత్రలను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓ లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డి ఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# దుమ్ము పట్టిన ప్రభుత్వ వాహనం...

**ప్రభుత్వ వాహనం మరమ్మతుల్లో ఉందా...?**
**ప్రభుత్వ వాహనం వాడకంలో అధికారుల నిర్లక్ష్యం ఉందా...?**
**ప్రైవేటు వాహనం మొజులో ప్రభుత్వ వాహనాన్ని నిర్లక్ష్యంగా వదిలేశారా...?**




**ములుగు జిల్లా ప్రభాత వార్త:**
అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు లక్షల రూపాయలు ఇచ్చి వాహనాలు కొనుగోలు చేసి సకల సౌకర్యాలు కల్పిస్తున్నది. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దుమ్ము పట్టిన వాహనం చూసి కలెక్టర్ కార్యాలయంలో వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలు అధికారుల పనితీరును చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ వాహనాన్ని పక్కకు పెట్టేసి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. ఆ వాహనాన్ని ఉపయోగించే సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వ వాహనాన్ని నిర్లక్ష్యంగా వదిలి,ప్రైవేట్ అద్దె వాహనాలకు అతి జాగ్రత్తలు పాటిస్తున్నారని గుసగుసలు వినపడుతున్నాయి.ములుగు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఆ వాహనానికి దుమ్ము పట్టిందా అనే కోణంలో కూడా పలువురు చర్చించుకోవడం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో వినపడుతుంది.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులనే దగ్గర చేసుకుని మళ్లీ వారినే నియమించుకొని కనీసం వాహనాలను కూడా శుభ్రం చేయలేనంత పనిలో ఆ సిబ్బంది ఉన్నారంటే వారు అంతగా ఏమి పని చేస్తున్నారనే కోణంలో ప్రజలు ఆరా తీస్తున్నారు. ఆ వాహనానికి ఏదైనా సమస్య ఉండే పక్కకు పెట్టారా... లేక ప్రైవేటు వాహనం అందుబాటులోకి తెచ్చుకుని ప్రభుత్వ వాహనాన్ని నిర్లక్ష్యానికి గురి చేశారా... అని అనేక ప్రశ్నలను ప్రజలు సంధిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల స్పందించి ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తారేమో వేచి చూద్దాం..

# వైద్య సేవలో ఆశ కార్యకర్తలదే ముఖ్య పాత్ర

**డి ఎం హెచ్ ఓ అప్పయ్య.**



**శాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త:**
ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని, గ్రామాలలో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలదే ముఖ్యపాత్ర జిల్లా వైద్యా అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రుల్లో అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. లేని లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శశికుమార్, విద్య శ్రీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీ నెరవేర్చిన మంత్రి శ్రీధర్ బాబు..

**108 అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి**





**మల్హర్ రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**
మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన 108 అంబులెన్స్ను మరియు అంగన్వాడీ సూపర్ వైజర్లు కు ఈ సి ఐ ఎల్ సీఎస్ఆర్ నిధులతో ఎలక్ట్రానిక్ స్కూటీలను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ అంబులెన్స్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం యాస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్లకు ఎలక్ట్రానిక్ స్కూటీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడి సిబ్బంది సేవలను మరింత మెరుగుపరచేందుకు అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ కేంద్రాల ప్రాజెక్టు పరిధిలోని సూపరవైజర్లుకు స్కూటీ లు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హర్ మండలానికి 5, భూపాలపల్లికి 15 స్కూటీ లు అందచేస్తున్నట్లు తెలిపారు. మండల పరిదిలో 227 కేంద్రాలున్నాయని అన్ని కేంద్రాలను కవరు చేయాలని ఆయన సూచించారు. అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన అనంతరం మంత్రి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్ దండు రమేష్, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.